విషయ సూచిక

మనవి మాట

రాజ్య ప్రణాళికలోని జిల్లావారీ వివరాలుచూపే జిల్లా ప్రణాళికల వరసలో 1959–60 సంవత్సరానికి సంబంధించిన ఈ ప్రచురణ నాలుగవది. పుస్తకం మొదటి భాగంలో జిల్లాకు సంబంధించిన సాధారణ గణాంక సమాచారం పొందు పరచబడింది. నేటి వరకు సేకరించిన సమాచారం ఇందులో చేర్చబడింది. దానితో పాటు రెండవ పంచవర్ష ప్రణాళిక క్రింద రాజ్యప్రభుత్వం నాలుగవ సంవత్స రంలో నిర్వహించ దలచిన కార్యక్రమ స్వరూపంకూడ క్లుప్తంగా యివ్వబడింది. ఇక రెండవ భాగంలో తంతి–తపాలా శాఖ, రైలుమార్గాల అభివృద్ధితో సహా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించబడింది. ఈప్రచురణ జిల్లా పరిషత్తులకు కొంత ఉపయోగకరంగా ఉంటుందని ఆశించబడడం వల్ల దీనిని మెరుగు పరచే టందుకు జిల్లా పరిషత్తులు సూచనలు చేయగలవని ఆశించబడు తున్నది. సూచనలు ఎవరు పంపినా కృతజ్ఞతతో స్వీకరింప బడతాయి. వాటిని హైదరాబాదులో ఉన్న ఆంధ్రప్రదేశ ప్రభుత్వ ప్రణాళికాశాఖ డిప్యూటీ కార్యదర్శి గారికి పంపవచ్చును.

సి. నరసింహం
ప్రభుత్వ ప్రణాళిక,
స్థానిక పరిపాలనాశాఖ కార్యదర్శి,

హైదరాబాదు,
13-12-1959.

మొదటి భాగం

సాధారణ విషయాలు

సాధారణ విషయాలు

విస్తీర్ణం, వర్గీకరణ.

ఈ జిల్లా విస్తీర్ణం 5385 చదరపు మైళ్ళు. ఇందులో 3 రెవిన్యూడివిజన్లు, 7 తాలూకాలు ఉన్నాయి. 1956—57 సంవత్సరంలో ఈ జిల్లాలోని భూమిక్రింది విధంగా వర్గీకరించబడింది.

	విస్తీర్ణం ఎకరాలలో.	మొత్తం విస్తీర్ణంలో శాతం
మొత్తం భూమి విస్తీర్ణం	34,85,686	—
అడవులు	2,45,496	7.2
బీడు భూమి, సాగుక్రిందకురానిభూమి	2,59,796	7.6
వ్యవసాయేతర పనులకు ఉపయోగింపబడుతున్న భూమి	1,57,508	4.6
సాగుకు లాయకీ అయిన బంజరు.	84,558	2.4
శాశ్వత పచ్చిక బీళ్ళు, ఇతర పచ్చికబయళ్ళు	2,93,476	8.6
సాగుచేయబడే నికరపు విస్తీర్ణంలో చేర్చబడని నానా రకాలచెట్లు, తోటలు, పంటలు ఉండే భూమి.	12,351	0.4
ప్రస్తుత బంజర్లు	3,00,062	8.8
ఇతర బంజర్లు	1,19,271	3.5
సాగుచేయబడే నికరపు విస్తీర్ణం.	19,53,200	5.7
ఒకసారికి మించి సాగుచేయబడే భూమి.	1,13,963	33
మొత్తం పంట భూమి	20,67,163	60.3

వేర్వేరు ఋతుపవనాలవల్ల వర్షపాతం.

(అంగుళాలలో)

	1956_57	1955_56	మామూలు.
నైరుతి ఋతుపవనాలు	27.5	13.5	19.3
ఈశాన్య ఋతుపవనాలు	6.2	7.0	4.8
శీతాకాలం	—	0 3	0.5
వేసవికాలం	4 0	11.1	2.3
మొత్తం	37.7	31.9	26 9

నీటివనర్లు, నీటిపారుదల.

ఈ జిల్లాలో నీటి పారుదల ప్రధానంగా బావులు, చెరువుల ద్వారా జరుగుతుంది. నాగార్జున సాగరు ప్రాజెక్టు పూర్తయింతరువాత చాలవరకు మెట్ట భూములన్నీ సాగులోనికి వస్తాయి. మూసి, ఆలేరు, పెద్దవాగు నదులనుండి, డిండి, పెండ్లిపాకల సాగరులనుండి ముఖ్యమైన కాలువలు ఉన్నాయి. కొన్ని చిన్న వాగులుకూడ ఉన్నాయి. ఈ జిల్లాలోని నీటివనర్లు, వాటివల్ల నీటి పారుదల జరిగే ప్రాంతపు వివరాలు క్రింద యివ్వబడినాయి.

నీటివనర్లు

1.	ప్రభుత్వ కాలువలు.	434
2.	ప్రయివేటు కాలువలు.	123
3.	బావులు.	
	(ఎ) గొట్టపు బావులు.	19
	(బి) నీటి పారుదలకొరకు మాత్రమే ఉపయోగింపబడే ఇతరబావులు	—

(i) ప్రభుత్వం వారివి.

(ఎ) రాతికట్టడం గలవి.	2,337
(బి) రాతికట్టడం లేనివి.	200

(ii) ప్రయివేటు వ్యక్తులవి.

(ఎ) రాతికట్టడం గలవి.	4,952
(బి) రాతికట్టడం లేనివి.	12,753
4. గృహకృత్యాలకు మాత్రం ఉపయోగింప బడుతున్న బావులు.	9,092
5. ఉపయోగంలో లేని బావులు.	1,715
6. రిజర్వాయర్లు.	10

7. చెరువులు.

(ఏ) నూరు ఎకరాలకన్నా ఎక్కువ ఆయకట్టు గలవి.	379
(బి) నూరు ఎకరాలకన్నా తక్కువ ఆయకట్టుగలవి.	4,202

నీటిపారుదల జరుగుచున్న భూమి విస్తీర్ణం.

1. ప్రభుత్వ కాలువల ద్వారా	34,151
2. ప్రయివేటు కాలువలద్వారా	1,177
3. చెరువుల ద్వారా	1,44,790
4. బావులద్వారా.	
(ఏ) కేవలం నీటి పారుదలకు ఉపయోగింపబడేవి.	54,902
(బి) ఇతర నీటి పారుదల వనరులకు తోడ్పడేవి.	—
(సి) ఇతర వనరులు, (ఊటకాలువలు మొదలైనవి.)	5,986
5. నీటిపారుదల జరుగుచున్న మొత్తం భూమి.	2,41,006
6. పంటపండే నికరపు భూమిలో నీటిపారుదల జరిగే భూమిశాతం.	12.3

7. ఒకేసంవత్సరంలో ఒకేసారికంటె ఎక్కువగా నీటిపారుదల జరిగే భూమి విస్తీర్ణం. 89,179

8. నీటిపారుదలవల్ల పంటలుపండే మొత్తం భూమి విస్తీర్ణం. 3,30,139

9. పంటపండే మొత్తం విస్తీర్ణంలో నీటిపారుదల జరిగే విస్తీర్ణం యొక్క శాతం. 16

10. స్వంత ఆయకట్టు ఉండే బావులు. 7,128

11. గుర్తించబడిన నీటి పారుదల వనరులకు తోడ్పడే బావులు. 1,077

12. నీటిపారుదల జరిగే మొత్తం నికరపు విస్తీర్ణంలో సొంత ఆయకట్టుండే బావులద్వారా నీటి పారుదల జరిగే విస్తీర్ణం యొక్క శాతం. 4.5

13. ఆయిలు ఇంజన్ల సంఖ్య 720

పంటలు

జొన్న, సజ్జ, వరి, నూనెవిత్తనాలు—యివి నల్లగొండ జిల్లాలో పండే ముఖ్యమైన పంటలు. 1955-56 సంవత్సరంలో సాగుచేయబడిన భూమి పండించబడిన పంటల వివరాలు క్రింద యివ్వబడినాయి:

	విస్తీర్ణం (ఎకరాలలో)	మొత్తం పంట (టన్నులలో)
I చిరుధాన్యాలు.		
1. వరి	3,20,524	9,500 (బియ్యం రూపంలో)
2. గోధుమ	94	10
3. జొన్న	5,50,269	72,930
4. సజ్జ	3,07,274	27,020

5.	బార్లి	211	—
6.	మొక్కజొన్న	4,108	880
7.	రాగి	559	70
8.	కొఱ్ఱ	3,671	2,990
9.	వరగు	56	—
10.	సమాయి	412	30
11.	ఇతర చిరుధాన్యాలు	1,677	150
	మొత్తం చిరుధాన్యాలు.	12,28,801	1,99,080

II పప్పు ధాన్యాలు.

(1)	శనగలు	8,197	830
(2)	పెసలు	1,03,844	8,080
(3)	కందులు	24,822	4,350
(4)	మినుములు	3	—
(5)	ఉలవలు	75,991	5,380
(6)	ఇతర పప్పుధాన్యాలు	2,931	230
	మొత్తం పప్పుధాన్యాలు	2,15,880	18,870

III సంబారాలు.

1)	పోకచెక్కలు	—	—
2)	మిరపకాయలు	26,970	2,070
3)	అల్లం	—	—
4)	పసుపు	52	—

5) వెల్లుల్లిపాయలు	129	—
6) ధనియాలు	3,260	—
7) చింతపండు	—	—
8) ఇతర సంబారాలు	33	—
మొత్తం సంబారాలు.	34,444	2,070

IV చెరకు పంటలు.

1) చెరకు	4	—
2) తాటిబెల్లం	—	—
3) ఇతరములు	—	—
మొత్తం పంటలు.	4	—

V పండ్లు కూరగాయలు.

(1) (ఏ) తాజా పండ్లు

1) అరటి పండ్లు	41	—
2) నిమ్మజాతికి చెందిన పండ్లు	96	—
3) మామిడిపండ్లు	461	—
4) ఇతర తాజాపండ్లు	66	—
మొత్తం తాజాపండ్లు.	664	—

(బి) ఎండు పండ్లు

1) జీడిగింజలు	—	—
2) ఇతర ఎండుపండ్లు	—	—
మొత్తం ఎండుపండ్లు.	—	—

మొత్తం తాజాపండ్లు ఎండుపండ్లు	664	—
(2) కూరగాయలు		
(ఏ) బంగాళాదుంపలు	—	—
(బి) కఱ్ఱపెండలం	—	—
(సి) చిలగడ దుంపలు	330	—
(డి) ఉల్లిగడ్డలు	627	1,530
(ఇ) ఇతర కూరగాయలు	2,329	—
మొత్తం కూరగాయలు.	3,286	1,530
మొత్తం పండ్లు, కూరగాయలు దుంపల పంటలతో సహా	3,950	
VI వివిధ రకాలకు చెందిన ఇతర ఆహార పంటలు	1	
మొత్తం ఆహార పంటలు.	14,79,058	

ఆహారేతర పంటలు

I నారలు		
1. పత్తి	10,939	1,280
2. బొంబాయి జనుము	3,548	4,420
3, జనుము	3,155	—
4. ఇతర నారలు	14	—
మొత్తం నారలు.	17,656	5,700

II నూనె విత్తనాలు

ఎ. ఆహారంలో ఉపయోగింపబడేవి.

1. వేరు శెనగ	2,15,458	58,610
2. కొబ్బరి	13	—
3. నువ్వులు	11,381	520
4. రేప్ విత్తనాలు, ఆవాలు	58	—
5. కుసుమలు	3,720	—
6. ఇతరములు	18	—
మొత్తం.	2,30,618	59,130

బి. ఆహారంలో ఉపయోగించబడనివి.

i. ఎల్లగిసె విత్తనాలు	3	—
ii. ఆముదాలు	3,27,496	27,760
iii. నిగర్ విత్తనాలు	497	—
iv. ఇతరములు	105	—
మొత్తం	3,28,101	27,760
మొత్తం నూనెవిత్తనాలు	5,58,719	86,890

III అద్దకం రంగులు, తోళ్ళ పరికరాలు. —

IV మందులు, మత్తుపదార్థాలు.

1. కాఫీ	—	—
2. జనుము	—	—

3. తమలపాకులు	10	—
4. పొగాకు	9,734	1,930
5. ఇతర మందులు మత్తు పదార్థాలు.	—	—
మొత్తం మందులు, మత్తుపదార్థాలు.	9,744	1,930
V పళుగ్రాసపు పంటలు	1,984	
IV పచ్చి ఎరువు పైరులు	—	
VII వివిధ ఆహారేతర పంటలు	2	
1. మొత్తం ఆహారేతర పంటలు	5,88,105	
2. మొత్తం పంటభూమి	20,67,163	
3. ఒకసారికి మించి పంటపండేభూమి	1,13,963	
4. నికరపు పంటభూమి	19,53,200	

స్థానిక పరిపాలన

30-9-1959 తేదీనాటికి ఈ జిల్లాలో నల్లగొండ, భోంగీరులలో 2 సిటీ మునిసిపాలిటీలు, సూర్యాపేట, దేవరకొండ, హుజూరునగరు, మిర్యాలగూడ, రామన్న పేటలలో 5 టౌను మునిసిపాలిటీలు, 97 పంచాయితీలు ఉన్నాయి.

తపాలా ఆఫీసులు

1-4-1959 తేదీ నాటికి ఈ జిల్లాలో ఒక హెడ్ ఆఫీసు, 18 సబ్ ఆఫీసులు, 327 బ్రాంచి ఆఫీసులు, 3 టెలిగ్రాఫ్ ఆఫీసులు, 7 పబ్లిక్ కాల్ ఆఫీసులు ఉన్నాయి.

రైలుమార్గాలు

ఈ జిల్లాలోని భోంగిరుగుండా సికిందరాబాదు—కాజీపేట బ్రాడుగేజి రైలుమార్గం పోతుంది.

రోడ్లు

1-4-1959 తేదీ నాటికి ఈ జిల్లాలో 590 మైళ్ళ రోడ్లు ఉన్నాయి. అవి క్రింది విధంగా వర్గీకరించబడినాయి.

	మైళ్ళు
1. జాతీయ రహదారులతో సహా ప్రభుత్వ రహదారుల శాఖచే నిర్వహించ బడుతున్న రోడ్లు.	473
2. మునిసిపాలిటీలచే నిర్వహించబడుతున్న రోడ్లు	—
3. స్థానిక సంస్థలచే నిర్వహించ బడుతున్న రోడ్లు	117
మొత్తం	590

సహకారం

30-6-1957 తేదీ నాటికి ఈ జిల్లాలో ఒక ప్రభుత్వ మరియు కేంద్ర పరపతి సంఘం, 1,032 వ్యవసాయ సహకార సంఘాలు, 68 వ్యవసాయేతర సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో సభ్యుల సంఖ్య వరసగా 624;30,329; 21,901.

విద్య

1956-57 సం. లో ఈ జిల్లాలో ఉన్న విద్యాసంస్థల సంఖ్య క్రింద ఇవ్వబడింది.

1. ఉన్నత పాఠశాలలు.	4
2. మాధ్యమిక పాఠశాలలు.	8

3.	ప్రాథమిక పాఠశాలలు.	880
4.	వయోజన విద్యాకేంద్రాలు.	—
5.	ప్రత్యేక పాఠశాలలు, వృత్తి విద్యాకేంద్రాలు.	1
6.	కళాశాలలు.	—
	మొత్తం.	893

వైద్యం, ఆసుపత్రులు

1956–57 సం. లో ఈ జిల్లాలో ఒక జనరలు ఆసుపత్రి, 12 వైద్య శాలలు ఉన్నాయి.

రెండవ ప్రణాళికలోని నాలుగవ సంవత్సరపు కార్యక్రమ స్వరూపం

రాజ్య ప్రభుత్వోద్యోగులు ప్లానింగు కమిషను ఉద్యోగులతోను, కేంద్ర మంత్రాంగశాఖల ఉద్యోగులతోను సంప్రదింపులు జరిపిన తరువాత రెండవ ప్రణాళిక యొక్క నాలుగవ సంవత్సరపు కార్యక్రమం క్రింద రు. 37.66 కోట్ల మొత్తాన్ని ఖర్చు పెట్టడానికి నిర్ణయించ బడింది. కానీ రాజ్య ప్రభుత్వంవారు వివిధ విషయాలను పరిశీలించినమీదట, ప్రణాళిక, అభివృద్ధి విషయాలను గురించి సలహాలనిచ్చుటకు ఏర్పాటు చేయబడిన రాజ్య సలహాసంఘములో ఈ విషయాన్నిసమగ్రంగా చర్చించిన మీదట వర్తమాన సంవత్సరంలో ఖర్చు పెట్ట దలచిన మొత్తం రు. 42.03 కోట్లకు పెంచటానికి నిశ్చయించ బడింది. ఈ విధమైన హెచ్చింపు చేయడానికి గల ముఖ్య కారణాలు క్రింద ఇవ్వబడినాయి:—

1. వర్తమాన సంవత్సరపు ప్రణాళికా మొత్తాన్ని హెచ్చించక పోయి నట్లయితే రెండవ ప్రణాళికయొక్క చివరి సంవత్సరంలో పూర్తిచేయ వలసిన పనులు ఎక్కువగా మిగిలిపోతాయి.

2. ఎక్కువచేయబడిన మొత్తాన్ని ఖర్చుపెట్టేటందుకు తగినంతగా రాజ్య పరిపాలనా యంత్రాంగం సంసిద్ధం చేయబడింది.

3. ఇంతకుముందే కలిగించబడిన ఆదాయమార్గాలనన్నిటిని పూర్తిగా వినియోగించుకోవలసిన అవసరం ఎంతో ఉంది.

4. ఈ పాటి ప్రణాళికను అమలు పరుచుటకు రాజ్యం యొక్క ఆదాయమార్గాలు చాలినంతగా ఉన్నాయి.

ప్రతి అభివృద్ధి కార్యక్రమంక్రింద కేటాయించబడిన మొత్తం పెంచ బడింది. ఆ వివరాలు మొదటి పట్టికలో చూడవచ్చును.

వర్తమాన సంవత్సరంలో చేయబడిన కేటాయింపు క్రిందటి సంవత్సరా లలో చేయబడిన కేటాయింపులన్నిటికన్నా ఎక్కువ. నిరుటిసంవత్సరం మొదటి సారిగ చేయబడిన ప్రణాళిక కేటాయింపుకంటె ఈ సంవత్సరం మొదటిసారిగ చేయబడిన ప్రణాళిక కేటాయింపు రు. 12 కోట్లు ఎక్కువ. నిరుటి సంవత్సరం సవరించబడిన ప్రణాళిక కేటాయింపుకంటె ఈ సంవత్సరం సవరించబడిన ప్రణాళిక కేటాయింపు రు. 7 కోట్లు ఎక్కువ. రెండవ ప్రణాళికయొక్క మొదటి నాలుగు సంవత్సరాలలోను కేటాయించబడిన ప్రణాళికా మొత్తం వివ రాలు రెండవ పట్టికలో చూడవచ్చును.

ప్రతి అభివృద్ధికార్యక్రమంక్రింద చేయబడిన కేటాయింపు ఎక్కువచేయ బడటం ఇక్కడ గమనించవచ్చు. అయితే వివిధ విషయాల పద్దుక్రింద చేయ బడిన కేటాయింపు మాత్రం కొంతవరకు తగ్గింది. 1958–59 సంవత్సరంతో పోల్చిచూసినట్లయితే ఈ సంవత్సరం పరిశ్రమలు, రవాణా, సాంఘిక కార్యక్ర మాల క్రింద ఎక్కువ మొత్తం కేటాయించబడింది. ముందు సంవత్సరాల్లో మాదిరిగానే ఈ సంవత్సరం కూడ వివిధ కార్యక్రమాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వబడింది.

వర్తమాన సంవత్సరంలో అమలుజరుపబడే పథకాల వివరాలు, కేటా యించబడిన మొత్తం వివరాలు, సాధించవలసిన లక్ష్యాలు రెండవభాగంలో వివ రించబడినాయి. ఈ సంవత్సరపు కార్యక్రమంయొక్క స్థూలస్వరూపాన్ని తెలిపేటందుకుగాను 1959–60 సంవత్సరంలో సాధించవలసిన లక్ష్యాల వివరాలు క్రింద తెలుపబడినాయి.

లక్ష్యాల వివరాలు

పద్దు	యూనిట్టు	1959–60 సంవత్సరపు లక్ష్యాలు.
1 వ్యవసాయం		
ఆహార ధాన్యాల ఉత్పత్తి.	000 టన్నులు.	
i. పెద్దతరహా నీటిపారుదల పనులు	,,	190.60
ii. చిన్న తరహా నీటిపారుదల పనులు	,,	38.70
iii. భూమి అభివృద్ధి	,,	44.50
iv. ఎరువులు, రసాయనిక ఎరువులు	,,	43.00
v. మేలురకం విత్తనాలు	,,	21.00
vi. సస్య రక్షణ	,,	——
vii. పైకార్యక్రమాల క్రిందఉత్పత్తికిగాను కేటాయింపు చేసిన తరువాత మేలు రకం వ్యవసాయ విధానాలను అవలంబించడానికి.	,,	89.60
		427.40
ఆహారేతర పంటలవల్ల తగ్గింపు	,,	11.30
		416.10
చిన్నతరహా నీటిపారుదల పనులు	000 ఎకరాలు	
నీటిపారుదల జరుగుచున్న విస్తీర్ణం	,,	వివరాలు అందుబాటులోలేవు.

విత్తనాల క్షేత్రాలు.	సంఖ్య	188
i. విత్తనాల క్షేత్రాల స్థాపన కోసం భూమిస్వాధీనం చేసుకోబడినట్టి క్షేత్రాలు	,,	—
ii. వ్యవసాయ కార్యక్రమాలు ప్రారంభించబడిన క్షేత్రాలు	,,	—
iii. విత్తనాల ఉత్పత్తిని ప్రారంభించిన క్షేత్రాలు	,,	—
ఎరువులు.		
i. పట్టణాల్లో కంపోస్టు ఎరువు తయారి	000 టన్నులు	245.16
ii. గ్రామాల్లో కంపోస్టు ఎరువుల తయారి	,,	ప్రతి పంచాయతీలోను 75 టన్నులు
iii. పచ్చిఎరువులు	,,	0.40
రసాయనిక ఎరువులు	000 టన్నులు	
i. అమోనియం సల్ఫేట్	,,	148.40
ii. సూపర్–ఫాస్ఫేట్	,,	47.6C
iii. యూరియా	,,	19.50
iv. అమ్మోనియం నైట్రేట్	,,	27.50
v. కాల్షియం అమ్మోనియం నైట్రేటు	,,	8.00

ప్రభుత్వంచే భూములలో స్థిరపరచబడిన భూముల్లేని కుటుంబాలు. సంఖ్య వివరాలు అందు ఖాతాలో లేవు.

2. పశుగణాభివృద్ధి

కీలక గ్రామ పథకం		
కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలు	సంఖ్య	11
కీలక గ్రామాలు	,,	66

3. సహకార సంఘాలు

చిన్న తరహా సంఘాలు	సంఖ్య	
i. పటిష్ఠం చేయబడినట్టివి	,,	1,000
ii. క్రొత్తవి	,,	1,000
iii. సహకార వ్యవసాయ సంఘాలు	,,	12
	విస్తీర్ణం	
iv. సహకార వ్యవసాయ సంఘాలు	ఎకరాలలో	3,375

సహకార సంఘాలద్వారా ఇవ్వబడే వ్యవసాయ ఋణం. రూపాయలు లక్షలలో, సంవత్సరానికి

స్వల్పకాలిక ఋణాలు.	,,	,320
మధ్యకాలిక ఋణాలు	,,	130
దీర్ఘకాలిక ఋణాలు	,,	171
మార్కెటింగు ఫైనాన్సు	,,	450

4. సామాజికాభివృద్ధి కేంద్రాలు, జాతీయవిస్తరణ సేవా కేంద్రాల కార్యక్రమంతో సహా

స్థంఖ్య	సంఖ్య	మొదటి దశబ్లాకులు	26
		రెండవ దశబ్లాకులు	20

జనాభా	మిలియన్లు	1.675
ఈ కార్యక్రమం క్రింద తీసుకొని రాబడిన గ్రామాల సంఖ్య.	సంఖ్య.	1600

5. పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదలపనులు

సంభవమయ్యే అదనపు నీటిపారుదల	000 ఎకరాలు	418
అదనంగా నీటిపారుదల కల్పించబడే భూమి	,,	418

6. విద్యుచ్ఛక్తి

అదనంగా ఉత్పత్తిచేయబడే విద్యుచ్ఛక్తి	000 కిలోవాట్లు	29.750
66 కిలోవాట్లకు మించిన ట్రాన్సుమిషన్ లైన్లు	మైళ్లు	290
33 కె. వి. మరియు అంతకంటె తక్కువ ట్రాన్స్మిషను లైన్లు	మైళ్లు	400
విద్యుతీకరణం చేయబడే పట్టణాలు, గ్రామాలు	సంఖ్య	200

7. వరద నివారణ

రక్షణ కల్పించబడే అదనపు భూమి	000 ఎకరాలు	48

8. రోడ్లు

నిర్మించబడే కంకర రోడ్లపోడవు	మైళ్లు	29.4

9. విద్య

సంస్థలు	సంఖ్య	
ప్రాథమిక పాఠశాలలు, జూనియరు బేసిక్ పాఠశాలలు కలుపుకొని	,,	1,600
జూనియరు బేసిక్ పాఠశాలలు	,,	419
మాధ్యమిక పాఠశాలలు, సీనియరు బేసిక్ పాఠశాలలు కలుపుకొని	,,	32
సీనియరు బేసిక్ పాఠశాలలు	,,	—
ఉన్నత పాఠశాలలు	,,	18
హైయ్యరు సెకండరీ పాఠశాలలు	,,	10
బహుళార్థ సాధక పాఠశాలలు	,,	4
సాంకేతిక విద్య	,,	
డిగ్రీ / డిప్లొమా	,,	
	డిప్లొమా	1150
వివిధ తరగతుల్లోచేరే విద్యార్థులు	డిగ్రీ	360
I వ తరగతి నుండి V వ తరగతి వరకు	,,	50,000
VI వ తరగతి నుండి VIII వ తరగతి వరకు	,,	20,910
IX వ తరగతి నుండి XI వ తరగతి వరకు	,,	6,900
ఉపాధ్యాయులకు శిక్షణ.		
శిక్షణ పాఠశాలలలో చేర్చుకోబడే అభ్యర్థులు (బేసిక్, నాన్ బేసిక్ తరగతులు కలుపుకొని)	,,	2,250
శిక్షణ కళాశాలలలో చేర్చుకోబడే అభ్యర్థులు (బేసిక్, నాన్‌బేసిక్ తరగతులు కలుపుకొని)	,,	200

10. ఆరోగ్యం

ఆరోగ్య కేంద్రాలు	సంఖ్య	
సామాజికాభివృద్ధి కార్యక్రమం క్రింద ఇతర కార్యక్రమాల క్రింద	,,	20
కుటుంబ నియంత్రణ కేంద్రాల సంఖ్య		
i పట్టణ కేంద్రాలు	సంఖ్య	15
ii గ్రామీణ కేంద్రాలు	,,	44
శిక్షణ సౌకర్యాలు		
i డాక్టర్లు	,,	450
ii నర్సులు	,,	120
iii దాయీలు	,,	720
vi. సహాయక నర్సు-మంత్రసానులు	,,	90
v. మంత్రసానులు	,,	158

11. గృహవసతి

పారిశ్రామిక గృహనిర్మాణం నిర్మించబడిన యూనిట్లు	సంఖ్య	1365
తక్కువ ఆదాయంగలవారికి గృహనిర్మాణం	,,	—
నిర్మించబడిన యూనిట్లు	సంఖ్య ఆర్.టి.ఎస్.	680
	,, డి. టి. పి.	180

12. కార్మికులు-కార్మిక సంక్షేమం

వృత్తి పనివారికి శిక్షణ	,,	వివరాలు అందుబాటులో లేవు.
శిక్షణ కేంద్రాలు	,,	—
శిక్షణ యివ్వబడినవారి సంఖ్య	,,	1,816

13. వెనుకబడిన తరగతులవారి సంక్షేమం

షెడ్యూల్డు తెగలు		
స్కాలరు షిప్పులు	సంఖ్య	2465
సహాయం చేయబడే కుటుంబాలు	,,	637
ఏర్పాటు చేయబడే వైద్యాలయాలు	,,	—
నిర్మించబడే రోడ్లు	మైళ్లు	78
షెడ్యూల్డు తెగలు		
స్కాలరు షిప్పులు	సంఖ్య	4,900
విముక్త జాతులు		
సహాయంచేయబడే కుటుంబాలు	సంఖ్య	850
స్కాలరు షిప్పులు	,,	—
పునరావాసం కల్పించబడే కుటుంబాల	,,	275
ఇతర వెనుకబడిన తరగతులు		
స్కాలరు షిప్పులు	,,	5,730
సహాయం చేయబడే కుటుంబాలు	,,	—

మొదటి పట్టిక.

1959–60 సం॥పు ప్రణాళికలో కేటాయించబడిన మొత్తం వివరాలు.

(రూపాయలు లక్షలలో)

వరుస సంఖ్య	అభివృద్ధి కార్యక్రమం వివరం.	1959–60 లో కేటాయింపు. ఆంధ్ర ప్రదేశ్	తెలంగాణా	ఆంధ్రి	మొత్తం ప్రణాళికా కేటాయింపులో శాతం.
(1)	(2)	(3)	(4)	(5)	(6).
	వ్యవసాయ కార్యక్రమాలు	687.142	373 080	1060.222	25.23
1.	వ్యవసాయోత్పత్తి.	120.710	47.180	167.890	4.00
2.	చిన్నతరహా నీటిపారుదల పనులు.	105.81	69.19	175.000	4.16
3.	భూమి అభివృద్ధి	5.300	....	5.300	0.13
4.	పశు గణాభివృద్ధి.	66.062	21.470	87.532	2.08
5.	పాడి పరిశ్రమ – పాల సరఫరా	12.550	15.940	28.490	0.68
6.	అడవులు,	16.520	21,720	38.240	0.91
7,	భూసార రక్షణ	13.810	6.060	19.870	0.47
8.	మత్స్య సంవర్ధన	15.710	7.290	23.000	0.55
9.	సహకారం, గిడ్డంగులు, మార్కెటింగు	81.370	58.270	139.640	3.32
10.	వివిధ విషయాలు	3.000	1.360	4 360	0.10
11.	సామాజికాభివృద్ధి, జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాలు	240 850	119.150	360.000	8.57

12. పంచాయతీలను పటిష్ఠం చేయడం	5.450	5.450	10.900	0.26
నీటిపారుదల, విద్యుచ్ఛక్తి	994.960	711.090	1706.050	40.60
13. బహూకార్థ సాధక ప్రాజెక్టులు	445.000	255.000	700 000	16.66
14. పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల పనులు	242.470	265.220	507.690	12.08
15. విద్యుచ్ఛక్తి	307.490	190.870	498.360	11 86
పరిశ్రమలు	219.720	75.410	295.130	7.02
16. పెద్దతరహా, మధ్యతరహా పరిశ్రమలు	83.850	....	83.850	1.99
17. గ్రామీణ పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు	88.750	54.630	143.380	3 41
18. చేనేత పరిశ్రమలు	47.120	20.780	67.900	1.62
రవాణా	145.920	64.430	210.350	5.01
19. రోడ్లు	116.090	64.430	180.520	4.30
20. రోడ్డు రవాణా	29.830	...	29.830	0.71
సాంఘిక కార్యక్రమాలు	514.980	361.826	876.806	20.86
21. విద్య	188.670	134.610	323.280	7.69
22. వైద్యం	88.060	61.940	150.000	3.57
23. ప్రజారోగ్యం.	46.540	30.390	76.930	1.83
24. గ్రామీణ, పట్టణ నీటిసరఫరా	16.340	33.280	49.620	1.18

25. గృహనిర్మాణం	46.17	66. 08	112.250	2.67
26. కార్మికులు, కార్మిక సంక్షేమం	16.510	14.050	30.560	0.73
27. వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డు కులాల సంక్షేమం	40.920	14 350	55.270	1.32
28. షెడ్యూల్డుతెగలసంక్షేమం	48.160	5.666	53.826	1.28
29. స్త్రీ సంక్షేమం	4.110	1.460	5.570	0 13
30. సాంఘిక సంక్షేమం	19.500	....	19.500	0.46
వివిధ విషయాలు	49.250	4.710	53.960	1 28
31. రాజధాని అభివృద్ధి	20.000	....	20.000	0.48
32. మునిసిపలురోడ్లు, అభివృద్ధి పనులు	11.590	....	11.590	0.28
33. రేడియో ప్రసారం	4.860	1.670	6 530	0.15
34. ప్రచారం	3.760	3.040	6.800	0 16
35. అర్థ, గణాంకశాఖ	9.040	....	9.040	0.21
—మొత్తం	2611.972	1519.546	4202.518	100.00

రెండవ భాగం

అభివృద్ధి కార్యక్రమాలు

వ్యవసాయోత్పత్తి

విత్తనాల క్షేత్రాలు, విత్తనాల స్టోరు

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో వ్యవసాయోత్పత్తిని ఎక్కువచేసే ఉద్దేశంతో ప్రతి బ్లాకులోను ఒకవిత్తనాల క్షేత్రాన్ని స్థాపించవలసిందిగా, ఒక విత్తనాల స్టోరును నిర్మించ వలసిందిగా సిఫారసుచేస్తూ రాజ్య ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వంవారు ఒక నమూనా పథకాన్ని సూచించారు. ప్రతిక్షేత్రంయొక్క వైశాల్యం సగటున 25 ఎకరాలు ఉంటుంది. ప్రతిక్షేత్రానికి రు. 10,000లు ఖరీదయ్యే ఒక విత్తనాల స్టోరు అనుబంధించ బడుతుంది. ఈ పథకం 1957-58 సం. లో అమలు జరుపబడింది. ఇంతవరకు 65 విత్తనాల క్షేత్రాలు. 24 విత్తనాల స్టోర్లు ఏర్పాటు చేయబడినాయి. 47 విత్తనాలస్టోర్లు నిర్మాణంలో ఉన్నాయి. 1959-60 సం. లో 59 విత్తనాల క్షేత్రాలను, 59 విత్తనాల స్టోరులను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింపబడింది. ఇందుకుగాను ప్రణాళికలో రు. 24.60 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ జిల్లాలో 9 విత్తనాల క్షేత్రాల్ని, 9 విత్తనాల స్టోర్లను ఏర్పాటుచేయటంకోసం పై మొత్తంలో రు. 3.33 లక్షల మొత్తం ప్రత్యేకించ బడింది.

విత్తనాల అభివృద్ధి, సరఫరా

మేలురకం వరి, జొన్న, గోధుమ, మొక్కజొన్న, కాయధాన్యాల విత్తనాలు రిజిష్టరయిన ఉత్పత్తిదారులనుండి కొనబడి ఈ పథకం క్రింద రైతులకు తక్కువ ధరలకు సరఫరా చేయబడతాయి. ఈ విధంగా సరఫరాచేయబడే వరి, గోధుమ, మొక్కజొన్న విత్తనాల ధర మణుగుకు రెండు రూపాయలు. జొన్న విత్తనాల ధర మణుగుకు ఒక రూపాయి. తెలంగాణా ప్రాంతంలో ఈ పథకం 1956-57 సం. నుంచి అమలులో ఉన్నది. ఈ సంవత్సరంలో ఆంధ్ర ప్రాంతానికి కూడ ఈ పథకం క్రింది సౌకర్యాలను విస్తరింప చేయటానికి ప్రతిపాదింపబడింది. ఇందుకుగాను 1959-60 ప్రణాళికలో రు. 7.53 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 5.22 లక్షల మొత్తం ఆంధ్ర ప్రాంతంలో విత్తనాలను పంచటానికి వినియోగించ బడుతుంది. మిగత రు. 2.31

లక్షల మొత్తం తెలంగాణా ప్రాంతంలో వినియోగించబడుతుంది. ఈ పథకం క్రింద ఈ జిల్లాలోని రైతులుకూడ ప్రయోజనం పొందుతారు.

గంధకం సరఫరా, సస్యరక్షణ పద్ధతులను అవలంబించటం.

తెలంగాణా ప్రాంతంలో పంట తెగుళ్ళను, చీడలను నివారించేటందుకు పెద్దఎత్తున నివారణచర్యలు తీసుకొనటానికి వీలుగా వ్యవసాయశాఖకు తగు సాధన సామగ్రిని సమకూర్చటమే ఈ పథకంయొక్క ఉద్దేశం. 1956-57 సం. లో ఈ పథకం అమలు జరుపబడి, 1957-58, 1958-59 సంవత్సరాలలో కొనసాగించబడింది. ఈసంవత్సరంలో 50 చేతి స్ప్రేయర్లను (పిచికారీలు), 60 డస్టర్లను (పొడిచల్లు సాధనాలు). 5 పవరు స్ప్రేయర్లను (విద్యుచ్ఛక్తితో పనిచేసే పిచికారీలు) కొని వ్యవసాయశాఖకు సమకూర్చటానికి ప్రతిపాదింపబడింది. ఇంతేగాక 16,38,754 పౌన్ల గంధకం కూడ పంపకం చేయబడుతుంది. ఇందుకుగాను 1959-60 ప్రణాళికలో రు. 1.50 లక్షల మొత్తం కేటాయించబడింది. తెలంగాణా ప్రాంతంలో 40,000 ఎకరాల ప్రదేశం సస్యరక్షణచర్యల క్రిందకు తీసుకురాబడుతుందని ఆశించబడుతున్నది. ఈ జిల్లాలోని భూములు కూడ సస్యరక్షణ చర్యల క్రిందకు తీసుకరాబడతాయి. ఈ జిల్లాలోని రైతులకు 2,32,756 పౌనుల గంధకం కూడ సరఫరా చేయబడుతుంది.

ప్రయివేటు ట్రాక్టర్లతో వ్యవసాయం

భూములను దున్నుకోవటానికి రైతులకు సరఫరాచేసేనిమిత్తం వ్యవసాయశాఖవారి దగ్గర చాలినన్ని ట్రాక్టర్లులేనందువల్ల ట్రాక్టర్లుగల ప్రైవేటు సంస్థలకు ట్రాక్టర్లతో భూమిని దున్నేపని అప్పగించబడింది, ఇందుకోసం ఆ సంస్థలకు ఋణసహాయంకూడ చేయబడింది. ఈ పథకం కొనసాగించే నిమిత్తం యీ సంవత్సరానికి రు. 0.05 లక్ష మొత్తం కేటాయించబడింది. ఈ జిల్లాలో దరఖాస్తుదారు లెవ్వరైనా ఉంటే వారికికూడ ఈ పథకంక్రింద ఋణ సహాయం లభిస్తుంది.

అధికాహారోత్పత్తి సిబ్బంది

తెలంగాణా జిల్లాలలోని జిల్లా వ్యవసాయ శాఖాధికార్ల కార్యాలయాల్లో పని బాగా పెరిగింది. తదనుగుణంగా ఈ కార్యాలయాల్లో సిబ్బందిని పెంచటానికి ప్రతిపాదింప బడింది. 1957-58, 1958-59. సంవత్సరాలలో జిల్లా వ్యవసాయ శాఖాధికార్లకు పర్సనల్ అసిస్టెంట్లుగా పనిచేసేటందుకుగాను 9 మంది డెమాన్స్ట్రేటర్లు జిల్లా కార్యాలయాల్లో పనిచేసేటందుకుగాను 9 మంది అప్పరుడివిజను గుమాస్తాలు, 9 మంది లోయరు డివిజను గుమాస్తాలు 9 మంది టైపిస్టులు నియమించబడినారు. తాలూకా కార్యాలయాల్లో పనిచేయటంకోసం 9 మంది లోయరు డివిజను గుమాస్తాలు నియమించబడినారు. వీరు యీ సంవత్సరంలో కొనసాగించబడుతారు. ఇందుకు రు. 0.98 లక్ష మొత్తం వ్యయమవుతుంది. ఇందులో రు. 0.11 లక్ష మొత్తం ఈ జిల్లాలో నియమించబడిన సిబ్బందిని కొనసాగించటం కోసం ప్రత్యేకించ బడింది.

జీలుగ, జనుము వంటి పచ్చి ఎరువు విత్తనాల పంపకం

ఈ పథకంక్రింద ప్రణాళికయొక్క మొదటి రెండు సంవత్సరాల కాలంలోను 239 టన్నుల పచ్చిఎరువు విత్తనాలు రైతులకు పంపకం చేయబడినాయి. 1958-59 సం. లో (అనగా 1958 డిసెంబరు వరకు) 124 టన్నుల విత్తనాలు సరఫరా చేయబడినాయి. మణుగు ఒక్కంటికి ఒక రూపాయచొప్పున వీటి అమ్మకంపై సబ్సిడీ ఇవ్వబడింది. 1959-60 సం. లో 6,300 టన్నుల విత్తనాలు తగ్గింపుధరకు సరఫరా చేయబడుతాయి. ఇందుకుగాను రు. 0.06 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.004 లక్ష మొత్తం ఈ జిల్లాలో 375 మణుగుల పచ్చి ఎరువు విత్తనాలను సరఫరా చేయటంకోసం కేటాయించబడింది.

పట్టణాల్లో కంపోస్టు ఎరువు తయారి.

తెలంగాణా ప్రాంతంలోఉన్న సిటీ, టౌను మునిసిపాలిటీలలో ఎరువు ఉత్పత్తిని పెంచే ఉద్దేశంతో స్థానిక సంస్థలకు ఆర్థిక సహాయం చేయటానికి ప్రతిపాదింపబడింది. స్థానికసంస్థలు చెత్తచెదారాన్ని కొనుగోలుచేసి వాటిని కంపోస్టు ఎరువుగా మార్చేటందుకు, ధానితయారి, పంపకంమూలంగా వచ్చేనష్టాన్ని

పూడ్చుకొనేటందుకు ఈ ఆర్థికసహాయం ఉద్దేశించ బడింది. ప్రణాళికయొక్క మొదటి మూడు సంవత్సరాల కాలంలోను ఈ ప్రథకంక్రింద స్థానిక సంస్థలచే, 3.00 లక్షల టన్నుల కంపోస్టు ఎరువు ఉత్పత్తిచేయబడిపంచబడింది. 1959-60 సంవత్సరంలో 1.10 లక్షల టన్నుల కంపోస్టు ఎరువు ఉత్పత్తి చేయబడుతుందని ఆశించ బడుతున్నది. ఇందుకుగాను ప్రణాళికలో రు. 0 16 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0.01 లక్షల మొత్తం ఈ జిల్లాలో 7,000 టన్నుల కంపోస్టు ఎరువు ఉత్పత్తికిగాను ప్రత్యేకించబడింది. ఇది 1,400 ఎకరాలలో ఉపయోగించ బడుతుంది. ఇందుమూలంగా 175 టన్నుల పంట అదనంగా పండుతుంది.

స్థానికంగా లభ్యమయ్యే చెత్త చెదారాలతో ఎరువుల తయారీ

స్థానికంగా లభ్యమయ్యేచెత్త, చెదారాల నన్నింటిని ఉపయోగించి, అభివృద్ధికరమైన పద్ధతులలో కంపోస్టు ఎరువును తయారు చేయటం ద్వారా గ్రామసీమల్లో ఎరువు ఉత్పత్తియొక్క స్థాయిని పెంచటమే ఈ పథకం యొక్క లక్ష్యం. మొట్టమొదటగా ఈ కార్యక్రమం బ్లాకు ప్రాంతాలలో మాత్రమే అమలు పరచటానికి, ఆ తరువాత రెండవ ప్రణాళికా కాలం పూర్తి అయ్యేలోపున అన్నిప్రాంతాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరింపచేయటానికి ప్రతిపాదింప బడింది. 1957-58, 1958-59 సంవత్సరాలలో రాజ్యంలోని 56 బ్లాకులలో ఈ పథకం అమలు పరచబడింది. స్థానికంగా లభ్యమయ్యే పదార్థాలతో ఎరువుల తయారీని అభివృద్ధి చేయటం గురించి 12,565 మంది రైతులకు శిక్షణ ఇవ్వబడింది. ఇద్దరు ఫీల్డు మెన్యూరియల్ ఆఫీసర్లు, 20 మంది కంపోస్టు ఇనస్పెక్టర్లు, 20 మంది ఫీల్డుమన్లు, ఒక అప్పర్ డివిజను గుమస్తా, ఒక లోయరుడివిజను గుమాస్తా, ముగ్గురు టైపిస్టులు, నలుగురు జవానులతో కూడిన ప్రత్యేక సిబ్బంది కూడ ఈ పథకం క్రింద నియమించబడింది. ఈ సిబ్బందిని కొనసాగించటానికి, ఆంధ్ర ప్రాంతంలో 30 తెలంగాణా ప్రాంతంలో 17– మొత్తం 47 బ్లాకులకు ఈ కార్యక్రమాన్ని విస్తరింప చేయటానికి గాను యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 4.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ సంవత్సరంలో 13,000 మంది రైతులకు శిక్షణ ఇవ్వబడుతుందని ఆశించబడుతున్నది. ఈ జిల్లాలోని

క్రింది బ్లాకులకు యీ పథకాన్ని విస్తరింప చేయడంవల్ల యీ జిల్లా రైతులకు కూడ లాభం చేకూరుతుంది.

1. చింతపల్లి.

2. నారాయణపూరు.

3. హుజూరునగరు.

మలమూత్రాదులనుండి కంపోస్టు ఎరువును తయారుచేయటం

గ్రామ పరిశుభ్రతకోసం పాకీ వారిని నియోగించే గ్రామ పంచాయతీలలో లభ్యమయ్యే మలమూత్రాదులు, చెత్త చెదారంతో కంపోస్టు ఎరువును తయారు చేయటానికి ఈ పథకం క్రింద ఉద్దేశించ బడింది. ఆంధ్ర ప్రాంతంలో 66 పంచాయతీలకు, తెలంగాణా ప్రాంతంలో ౩౩ పంచాయతీలకు—మొత్తం 99 పంచాయతీలకు అప్పులివ్వటం కోసం 1958-59 సం. లో రు. 2.00 లక్షల మొత్తం మంజూరు చేయబడింది. ఈ సంవత్సరంలో కూడ ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని పంచాయితీలకు ఋణాలను ఇచ్చేటందుకై రూ. 2.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో కొంత మొత్తం ఈ జిల్లాలోని పంచాయతీలకు ఇవ్వబడుతుంది. సుమారు 1,000 టన్నుల కంపోస్టు ఎరువు తయారు చేయబడుతుంది. ఇది 200 ఎకరాలలో ఉపయోగించ బడుతుంది. ఇందు మూలంగా ఈ జిల్లాలో 25 టన్నుల పంట అదనంగా పండుతుంది.

చేతితో నడుపబడే స్ప్రేయర్లను (పిచికారీలు), డస్టర్లను (పొడిచల్లు సాధనాలు) తగ్గింపు ధరకు సరఫరా చేయటం

పెద్ద ఎత్తున పంటలకు వ్యాధులు తగిలినప్పుడు త్వరగా సస్యరక్షణ చర్యలను తీసుకొనేటందుకు వీలుగా వ్యవసాయదారులు, సహకార సంఘాలు, పంచాయతీలు మొదలైనవి తగినన్ని స్ప్రేయర్లను, డస్టర్లను స్వంతంగా కలిగియుండేటట్లు చేయడమే ఈ పథకంయొక్క ఉద్దేశం. ఈ పరికరాలు సగం ధరకు సరఫరా చేయబడతాయి. మిగత సగం ధర కేంద్ర, రాజ్య ప్రభుత్వాలు భరిస్తాయి. 500 చేతి స్ప్రేయర్లను, డస్టర్లను కొనేటందుకుగాను 1958-59 సం

వత్సరంలో రు. 0.90 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇంకా 500 స్ప్రేయర్లను, డస్టర్లను కొనటం కోసం యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.90 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.027 లక్ష మొత్తం విలువ చేసే 15 స్ప్రేయర్లు, డస్టర్లు ఈ జిల్లాలో సరఫరా చేయబడతాయి.

ఆంధ్ర ప్రదేశ్‌లో పండ్లతోటల అభివృద్ధి

ప్రస్తుతం పండ్ల తోటల క్రింద ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధిచేసి, క్రొత్త ప్రాంతాలను పండ్లతోటల క్రిందకు తీసికొని రావటంద్వారా పండ్ల ఉత్పత్తిని పెంచే ఉద్దేశంతో వ్యవసాయోత్పత్తిని వివిధ రకాలుగా అభివృద్ధి పరచి పండ్ల పంటను ఎక్కువ చేయాలనే ప్లానింగు కమిషను వారి సిఫారసులను పురస్కరించుకొని ఈ పథకం 1957-58 సంవత్సరంలో ప్రారంభించబడింది. ఈ పథకం క్రింద రైతులకు పాత తోటల సముద్ధరణ కొరకు ఎకరానికి రు. 65లు చొప్పున స్వల్పకాలిక ఋణాలు, క్రొత్త ప్రాంతాలను పండ్ల తోటలక్రిందకు తీసికొని వచ్చేటందుకు ఎకరానికి రు. 150 లు మొదలుకొని రు. 300లు వరకు దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వటానికి ఉద్దేశించబడింది. 1957-58, 1958-59 సంవత్సరాలలో రు. 11.00 లక్షల మొత్తం ఋణాలుగా ఇవ్వబడింది. ఈ పథకాన్ని కొనసాగించటం కోసం యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 8.86 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 1.36 లక్షల మొత్తం కడప జిల్లా, అనంతరాజు పేటలో ఉండే ఫ్రూట్ స్పెషలిస్టు వద్ద రిజర్వుగా ఉంచబడింది. అవసరమయిన జిల్లాలకు ఇది పంచబడుతుంది. మిగత మొత్తంలో రు. 0.344 లక్ష మొత్తం ఈ పథకం క్రింద ఈ జిల్లాలో ఋణాలివ్వటం కోసం వినియోగించబడుతుంది,

ప్రత్తిపంట అభివృద్ధి పథకం

రెండవ ప్రణాళికా కాలంలో బీళ్ళను, బంజరు భూములను సాగులోనికి తేవడం, ఆహారేతర పంటలను తొలగించడం, రెండు పంటలను వేయడం, మిశ్రమ వ్యవసాయాన్ని అవలంబించడం మేలురకం విత్తనాలను సరఫరా చేయడం రసాయనిక ఎరువులను వాడడం మొదలైనట్టి చర్యలను అవలంబించడం ద్వారా 20,000 బేళ్ళవరకు ప్రత్తి ఉత్పత్తిని పెంచటానికి ఈ పథకంక్రింద

ప్రతిపాదింపబడింది. ఒక్కొక్క బేలు 392 పౌనుల బరువు ఉంటుంది. రెండవ ప్రణాళికలోని మొదటి మూడు సంవత్సరాల కాలంలోను ప్రత్తి ఉత్పత్తి 12,000 బేళ్ళదాకా పెరిగింది. ఈ పథకంకోసం యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 1.40 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ పథకాన్ని అమలు జరపడానికి, విత్తనాలను కొని పంచడానికి బాధ్యులైన క్రింది ఆఫీసర్ల అధీనంలో పై మొత్తం ఉంచబడింది.

	రూపాయలు లక్షలలో.
1. కాటన్ ఎక్స్టెన్షన్ ఆఫీసరు, వ్యవసాయశాఖ డైరెక్టరేటు.	0.9190
2. అసిస్టెంటు కాటన్ ఎక్స్టెన్షన్ ఆఫీసరు, అదిలాబాదు.	0.1495
3. అసిస్టెంటు కాటన్ ఎక్స్టెన్షన్ ఆఫీసరు, కడప.	0.1743
4. అసిస్టెంటు కాటన్ ఎక్స్టెన్షన్ ఆఫీసరు. గుంటూరు.	0.1572
మొత్తం.	1 4000

ఈజిల్లాలో 10 ఇంపీరియల్ మణుగుల ప్రత్తి విత్తనాలు పంచబడతాయి. ఇవి 700 ఎకరాలలో నాటబడతాయి. ఇందు మూలంగా అదనంగా 85 బేళ్ళ ప్రత్తి ఉత్పత్తి చేయబడుతుంది.

చెరకు పంటకు ఎరువు విస్తారంగా వేయడానికి సంబంధించిన పథకం

పంట దిగుబడి ఎక్కువగా ఉండేటందుకోసం చెరుకు పంటకు బాగా ఎరువుల్ని వేయటం గురించి విస్తృతంగా ప్రచారం చేయటానికి ఈపథకం ఉద్దేశించబడింది. 1958-59 సంవత్సరపు ఉత్తర భాగంలో ఈపథకం అమలు పరచబడింది. వివిధ కేంద్రాలలో ఈపని కొనసాగించబడుతున్నది. ఆంధ్రలో 28 మంది కాంగార్లు, తెలంగాణాలో 12 మంది కాంగార్లు వివిధ కేంద్రాలలో

పని చేస్తున్నారు. 1959-60 సంవత్సరంలో ఈ పథకాన్ని కొనసాగించటానికి ప్రతిపాదింపబడింది. ఇందుకుగాను ప్రణాళికలో రు. 0.30 లక్ష మొత్తం కేటాయించబడింది. ఈ పథకంవల్ల ఈజిల్లాలో చెరకు పండించేవారు కూడ లాభం పొందుతారు.

జీడి తోటల అభివృద్ధి

రాజ్యంలో విస్తారంగా ఉన్న బంజరు భూమిని జీడితోటల క్రిందకు తీసుకొని వచ్చే ఉద్దేశంతో క్రొత్తగా ఎన్నిక చేయబడిన ప్రాంతాలలో నాటేటందుకు 15,000 పౌన్ల మంచి రకం విత్తనాలను సేకరించటానికి ప్రతిపాదింపబడింది. తగిన ప్రాంతాలను ఎన్నికచేసి, జీడితోటలను విస్తరింప చేసే నిమిత్తం శ్రీకాకుళం తూర్పుగోదావరి, గుంటూరు జిల్లాలలోని ప్రదేశాలను సర్వేచేయటానికి కూడ ప్రతిపాదింప బడింది. జీడి తోటల క్రిందకు అదనంగా భూమిని తీసికొని వచ్చేటందుకు వీలు కల్పించే నిమిత్తం ఈ పథకం క్రింద రైతులకు ఎకరానికి రు. 100 లు చొప్పున అప్పు మంజూరు చేయబడుతుంది. ఒక క్యాషునట్ డెవలప్‌మెంటు అఫీసరును, 4 గురు అసిస్టెంట్లను, ఒక అప్పరు డివిజను గుమాస్తాను. 5 మంది జవానులను నియమించటం ద్వారా ఈ పథకం 1958-59 లో అమలు జరుప బడింది. 3,000 ఎకరాల భూమిని జీడి తోటల క్రిందకు తీసికొని రావటానికి గాను అప్పులుఇవ్వబడినాయి. ఈ పథకాన్ని కొనసాగించటానికి. 6,000 ఎకరాల భూమిని జీడితోటల క్రిందకు తీసుకొని రావటానికిగాను యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 6.11 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.12 లక్ష మొత్తం జిల్లాలో కలిగే అదనపు అవసరాల నిమిత్తం ప్రధాన కార్యస్థానంలో ప్రత్యేకించి పెట్టుబడింది. సిబ్బంది ఖర్చు మొదలగు వాటికోసం రు. 0.11 లక్ష మొత్తం ప్రత్యేకించబడింది. మిగత మొత్తంలో రు. 0.06 లక్ష ఈ జిల్లాలో 60 ఎకరాల భూమిని జీడితోటల క్రిందకు తెచ్చే నిమిత్తం అప్పులివ్వటానికిగాను ప్రత్యేకింపబడింది.

మేలురకం పండ్ల మొక్కల ఉత్పత్తి

పండ్లతోటలు వేయుటకుగాను రైతులకు మేలురకానికి చెందిన పండ్ల మొక్కల అంట్లు లేక కొమ్మలు యీపథకం క్రింద సేకరించబడి సరఫరా చేయ

బడతాయి. సరఫరా చేయబడిన మొక్కల ఖరీదు తక్కావి ఋణం ఏవిధంగా వసూలు చేయబడుతుందో ఆవిధంగా రైతులనుండి వసూలు చేయబడుతుంది. 20,950 పండ్లమొక్కల సరఫరా నిమిత్తం రు. 0.18 లక్ష మొత్తం కేటాయింపుతో గత సంవత్సరం యీపథకం అమలుపరచబడింది. ఇంకా 20,950 పండ్ల మొక్కలు సరఫరా చేయటంకోసం యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.18 లక్ష కేటాయించబడింది. ఈ జిల్లాలో 5,400 పండ్లమొక్కలు పంపకం చేసే నిమిత్తంపై మొత్తంలో రు. 0.05 లక్ష ప్రత్యేకించబడింది.

ఆయిలు ఇంజనులను నడుపుటలో రైతులకు శిక్షణ.

ఆయిలు ఇంజనులను సరిగా నడుపుటలోను నిర్వహించుటలోను రైతులకు శిక్షణ ఇచ్చే ఉద్దేశంతో ఈ పథకం 1957-58 సం.లో అమలు జరుపబడింది. 1957-58, 1958-59 సంవత్సరాల కాలంలో 579 మంది రైతులకు శిక్షణ ఇవ్వబడింది. రు. 0. 18 లక్ష వ్యయంతో యీ సంవత్సరంలో 461 మంది రైతులకు శిక్షణ ఇవ్వటానికి ప్రతిపాదింప బడింది. ఈ జిల్లాలోని రైతులు కూడ ఈ పథకం వల్ల లాభం పొందుతారు.

ఆంధ్రప్రదేశ్‌లో నూనె విత్తనాల ఉత్పత్తి అభివృద్ధికి సంబంధించిన పథకం.

రాజేంద్రి నగరులో ఉన్న ఆయిలు సీడ్సు స్పెషలిస్టు పర్యవేక్షణక్రింద యీ పథకం 1958-59 లో ఆంధ్రప్రాంతపు 9 జిల్లాలలోను, తెలంగాణా ప్రాంతపు 5 జిల్లాలలోను అమలు పరచ బడింది. మేలురకం విత్తనాలను ఉపయోగించేటందుకు, ఒకపంటకు మరోపంటకు, మధ్య యితర పంటలను పండించేటందుకు సస్యరక్షణ పద్ధతులను అవలంబించేటందుకు తీవ్రప్రచారం చేయటంద్వారా నూనె విత్తనాల ఉత్పత్తిని పెంచటానికి యీ పథకం ఉద్దేశించబడింది. ఈ క్రింది సిబ్బందిని కూడ 1958-59లో నియమించడం జరిగింది.

అసిస్టెంటు ఆయిలుసీడ్సు డెవలప్‌మెంట్ ఆఫీసర్లు.	2
అసిస్టెంట్లు.	11

ఫీల్డుమెన్‌లు.	22
అప్పరు డివిజను గుమాస్తాలు.	4
లోయరు డివిజను గుమాస్తాలు.	16
టైపిస్టులు.	3
జీపు డ్రయివర్లు.	2
జవానులు.	17
వాచ్‌మెన్‌లు.	2

1959-60లో యీ పథకాన్ని కొనసాగించటం కోసం యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 2.71 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఈ పథకం క్రింద లాభం చేకూరే 14 జిల్లాలలో యీ జిల్లాకూడ ఒకటి.

నూనె విత్తనాల విస్తరణ పథకం

"నూనె విత్తనాల అభివృద్ధి పథకం"లో చెప్పబడిన రీతిగా నూనె విత్తనాల ఉత్పత్తిని పెంచేటందుకు ప్రయత్నించటమే యీ పథకం ఉద్దేశ్యం. ఇది 1958-59లో 6 కేంద్రాలలో ప్రారంభించ బడింది. ఇందులో ఆంధ్ర ప్రాంతంలో మూడు కేంద్రాలు కడప, చిత్తూరు, గుంటూరులలోను, తెలంగాణ ప్రాంతంలో మూడు కేంద్రాలు మహబూబ్‌నగరు, కరీంనగర్, వరంగల్లులోను ఉన్నాయి. ఈ 6 కేంద్రాల్లోను యీ పథకాన్ని కొనసాగించటం కోసం 1959-60 ప్రణాళికలో రు.4.50లక్షల మొత్తం కేటాయించబడింది.

పరిశోధనా కేంద్రాలకు (రీసెర్చి లేబరేటరీలు) కావలసిన అదనపు పరికరాలు

తెలంగాణా ప్రాంతంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రాలలో ఉన్న లేబరేటరీలలో చాలావాటికి ఆధునిక పరికరాలు కాని, అవసరమైన రసాయనిక పదార్థాలు కాని లేవు ఇందువల్ల ఈ పథకం క్రిందపై లేబరేటరీలకు అవసరమైన పరికరాలను, రసాయనిక పదార్థాలను ఖరీదు చేయడానికి ప్రతిపాదించ బడింది. 1957-58, 1958-59 సంవత్సరాలలో రసాయనిక పదార్థాలు మొదలైన వాటిని సరఫరా

చేయటం కోసం రు. 0.31 లక్ష మొత్తం ఖర్చు చేయబడింది. రాజేంద్రనగరు రుద్రూరు, వరంగల్లు, డిండిలలో ఉన్న పరిశోధనా కేంద్రాలలో నెలకొల్పబడిన లేబరేటరీలకు పరికరాలను, రసాయనిక పదార్థాలనుకొని, సరఫరా చేయటానికి గాను యీ సంవత్సరంలో రు. 0. 15 లక్ష మొత్తం కేటాయించబడింది.

ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలకు కావలసిన అదనపు వసతులు.

ఇతర ప్రాంతాలలో నున్న వ్యవసాయ క్షేత్రాలతో పోల్చి చూస్తే తెలంగాణా ప్రాంతంలోని ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు అంతగా అభివృద్ధి చెందలేదు. ఇందువల్ల రాజేంద్రనగరు, రుద్రూరు, డిండి, వరంగల్లులలో నున్న క్షేత్రాలకు అదనపు పరికరాలను సమకూర్చటానికి, అదనపు భవనాలు నిర్మించటానికి ప్రతి పాదింప బడింది. 1957-58 లో రు. 0.565 లక్ష మొత్తం విలువచేసే అదనపు పరికరాలు కొంతవరకు ఈ క్షేత్రాలకు సమకూర్చ బడినాయి. సిమెంటు, ఉక్కు మొదలైనవి దొరకనందువల్ల భవనాల నిర్మాణం ప్రారంభించ బడలేదు. ఈ క్షేత్రాలకు పరికరాలను ఖరీదు చేయటానికి, భవనాలను నిర్మించటానికి గాను 1958-59లో రు. 2.13 లక్షల మొత్తం కేటాయించ బడింది. మరికొన్ని పరికరాలను కొనడానికి, భవనాలను నిర్మించడానికి గాను యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 1. 40 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.06 లక్ష మొత్తం ఈ జిల్లాలోని రాజేంద్రనగరులో నున్న క్షేత్రం కోసం ప్రత్యేకించ బడింది.

డిండిలో వృక్షశాస్త్ర విభాగం

(పంట అభివృద్ధి పథకం)

పంట దిగుబడిని ఎక్కువ చేసే ఉద్దేశ్యంతో జొన్న, ప్రత్తి, గోధుమ, వేరుశెనగ పంటలను గురించి పరిశీలనలు జరపటానికి గాను డిండిలో వృక్షశాస్త్ర విభాగం ఒకటి 1958-59 లో స్థాపించ బడింది. లేబరేటరీ - స్టోర్సు భవన నిర్మాణం గత సంవత్సరం మంజూరు చేయబడింది. ఒక ప్లాంట్ కలెక్టరు (ఫీల్డుమన్) కూడ నియమించ బడినాడు. ఈ వృక్షశాస్త్ర విభాగాన్ని కొనసాగించటం కోసం ఈ సంవత్సరంలో రు. 0. 05లక్ష మొత్తం కేటాయించ బడింది.

భూస్వభావ పరిశీలనలకు సంబంధించిన పథకం

వివిధ ప్రాంతాల్లో భూస్వభావ మెటువంటి దన్న విషయం నిర్ణయించి పంట దిగుబడి ఎక్కువచేసే నిమిత్తం ఆ భూములను అభివృద్ధి చేసేటందుకు ఏ విధమైన చర్య తీసుకోవాలి అన్న విషయం గురించి పరిశీలించడమే ఈ పథకం యొక్క ఉద్దేశ్యం. రాజేంద్ర నగరులోని వ్యవసాయ పరిశోధనా కేంద్రం లోను, డిండిలోని ప్రయోగ క్షేత్రంలోను ఈ పథకం క్రింద, అగ్రికల్చరల్ కెమిస్టు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అమలు జరుప బడుతుంది. 1959-60 ప్రణాళికలో ఈ పథకాన్ని అమలు పరచటం కోసం రు. 0. 10 లక్ష మొత్తం కేటాయించ బడింది. ఒక అసిస్టెంటు అగ్రికల్చరల్ కెమిస్టు, ఒక అసిస్టెంటు, ఒక ఫీల్డుమన్ ఒక లేబరేటరీ అటెండరుతో కూడిన అదనపు సిబ్బంది ఈ సంవత్సరంలో నియమించ బడుతుంది.

ఆంధ్ర ప్రదేశ్‌లో నలగర్ కమిటీవారి సిఫారసులను అమలు జరపటం కోసం లాంఛన ప్రాయమైన కేటాయింపు

1957-58 లో భారత ప్రభుత్వం వారు వ్యవసాయ పరిపాలనా సంఘాన్ని (అగ్రికల్చరల్ అడ్మినిస్ట్రేటివ్ కమిటీ) ఏర్పాటు చేశారు. రాజ్యాలలో నెలకొల్ప డానికి అనుకూలంగా ఉండే నమూనా వ్యవసాయ సంఘాల్ని గురించి, వ్యవసాయ శాఖలోని ప్రతి వర్గానికీ చెందిన సిబ్బంది తమకు అప్పగించ బడిన కార్యక్రమా లను బాధ్యతతో నిర్వహించేటందుకు వీలుగా అన్ని స్థాయిలలోను వ్యవసాయ శాఖాధికార్లకు అవసరమైన అధికారాలను అప్పగించే పద్ధతులను గురించి రాజ్యాల పరిశీలనార్థం సిఫారసులను చేయడమే యీసంఘం వారి కర్తవ్యం. సంఘంవారి నివే దిక అందచేయబడింది. సంఘం చేసిన సిఫారసులను పరిశీలించి, అమలు పరచటం కోసం 1959-60 ప్రణాళికలో లాంఛన ప్రాయంగా రు. 1. 00 లక్ష మొత్తం కేటాయించ బడింది. సవివర మయిన ప్రతిపాదనలు ఇంకా రూపొందించ బడలేదు.

వ్యవసాయోత్పత్తికి సంబంధించిన సూచీలను తయారుచేయటం

రాజ్యంలో వ్యవసాయ ఆదాయానికి సంబంధించిన వివిధ సూచికలను సంకలనం చేయటమే ఈ పథకం యొక్క ఉద్దేశ్యం. వ్యవసాయోత్పత్తికి, పంట ధరలకు, వ్యవసాయ వేతనాలకు సంబంధించిన సూచికల్కు కూడ ఇందులో చేరు తాయి. 1957-58 లో ఈ పథకం అమలు జరుప బడింది. 1958-59 లో కొనసాగించ బడింది. ఈ సంవత్సరంలో కూడ ఈ పథకాన్ని కొనసాగించే నిమిత్తం రు. 0. 06 లక్ష మొత్తం కేటాయించ బడింది.

పట్వారీల పనిని పర్యవేక్షించటం.

భూమి విస్తీర్ణం మొదలైన వాటిని పట్వారీలు, కరణాలు సిద్ధం చేస్తారు. వీరు వివరాలను అందచేసే విషయంలో తగినంత పర్య వేక్షణ జరిపించడం, భూముల విషయంలో చేయవలసిన సర్దుబాటు వివరాలను తయారు చేయడం, రాజ్యంలో ముఖ్యమైన పంటలు జిల్లా స్థాయిలో ఎన్నెన్ని ఎకరాల భూమిలో పండించబడుతున్న వన్న విషయాలకు సంబంధించిన సరియైన గణాంక వివరాలను తయారు చేయడం - ఇవి ఈ పథకం యొక్క లక్ష్యాలు. అవసరమయిన సిబ్బందిని నియమించడం ద్వారా రాజ్యంలోని అన్ని జిల్లాలలోను ఈ పథకాన్ని అమలు పరచడానికి ప్రతిపాదింప బడింది. ఇందుకుగాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 0. 35 లక్ష మొత్తం కేటాయించ బడింది. ఇందుకు సంబంధిం చిన పని అంత రెవిన్యూ ఇనస్పెక్టర్లు నిర్వహిస్తారు. ఈ పథకం క్రింద నియ మించ బడే తహసీల్దార్లు, ఎకనామిక్ ఇన్‌వెస్టిగేటర్లు పై ఉద్యోగులు చేసే పనిని పర్యవేక్షిస్తారు. అర్థగణాంక శాఖవారు వివరాలను వర్గీకరిస్తారు. ఈ పథకాన్ని రూపొందించడం, అమలు జరపటాన్ని పర్యవేక్షించటం కూడ ఈ శాఖవారే నిర్వహిస్తారు.

చిన్న తరహా నీటి పారుదల పనులు

గండ్లుపడ్డ చెరువుల పి. డబ్ల్యు. డి బకాయి పనులు, క్రొత్త పథకాలు.

తెలంగాణా ప్రాంతంలో 61,176 ఎకరాలఆయకట్టు గల దాదాపు 707 గండ్లు పడ్డ చెరువుల మరమ్మతు కోసం ప్రణాళికలో 1959-60 సంవత్సరానికి

గాను రూ. 39. 25 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 6.7 లక్షల మొత్తం ఈ జిల్లాకు కేటాయించ బడింది. ఈ మొత్తంతో 8,007 ఎకరాల ఆయకట్టుగల 64 చెరువులు మరమ్మత్తు చేయబడతాయి.

అయిలు ఇంజన్ల స్థాపన.

ఈ పథకం క్రింద ఆయిలు ఇంజను పంపుసెట్లు కొనుక్కొనేటందుకు గాను తక్కావి ఋణాలు ఇవ్వబడతాయి. ప్రతి రైతుకు రు 2, 000 లకు మించకుండా ఋణాలు ఇవ్వబడతాయి. ఈ ఋణం తేలిక వాయిదాల పద్ధతిపై వసూలు చేయబడుతుంది. 1959-60 లో 250 ఆయిలు ఇంజన్లను పంపకం చేయటానికి ప్రతిపాదింప బడింది. ఇందుకుగాను ప్రణాళికలో రు. 5 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 1.20 లక్షల మొత్తం ఈ జిల్లాలో 60 ఆయిలు ఇంజన్ల పంపకం నిమిత్తం ప్రత్యేకించబడింది.

క్రొత్తబావుల త్రవ్వకం, పాతబావుల మరమ్మతు.

ఈ పథకం క్రింద రైతులకు క్రొత్తబావులు త్రవ్వుకోవడానికి రు. 2050, లకు మించకుండాను, పాత బావులను మరమ్మత్తు చేసుకోవడానికి రు. 750 లకు మించకుండాను ఋణాలు ఇవ్వబడతాయి. రెండు దఫాలలో ఋణం మొత్తం చెల్లింపు చేయబడుతుంది. పని మొదలు పెట్టినపుడు ఋణంలో కొంత భాగం ఇవ్వబడుతుంది. పని చాలవరకు కొనసాగి, సకాలలో పని ముగుస్తుందని అధికార్లు అభిప్రాయ పడినపుడు మిగతా ఋణం చెల్లించ బడుతుంది. తెలంగాణా ప్రాంతంలో 214 క్రొత్త బావులను త్రవ్వటానికి, 142 పాత బావులకు మరమ్మత్తుకు గాను ఋణాలు మంజూరు చేయటం కోసం 1959-60 ప్రణాళికలో రు. 6.42 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0.67 లక్ష మొత్తం ఈ జిల్లాకు కేటాయించ బడింది. ఈ మొత్తంతో 21 క్రొత్త బావులు త్రవ్వబడతాయి. 20 పాత బావులు మరమ్మత్తు చేయబడతాయి.

బోరింగు నూతులు.

ఈ పథకం క్రింద నూతులలో బోరింగు వేయటానికి, అవసరమయ్యే యంత్రి పరికరాలను కొనటానికి ప్రస్తుతమున్న బావుల నీటి సరఫరాను అధికం

చేయుటకు గాను వాటికి బోరింగు వేసే నిమిత్తం సిబ్బందిని నియమించడానికి ప్రతిపాదింప బడింది. 136 బావులలో బోరింగు వేసే నిమిత్తం 1959–60 లో రు. 0.19 లక్ష మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0.01 లక్ష మొత్తం ఈ జిల్లాకు ప్రత్యేకించ బడింది. ఈ మొత్తంతో ఈ జిల్లా లోని 8 బావులలో బోరింగు వేయబడుతుంది.

క్రొత్తబావుల సబ్సిడీ పథకం

తెలంగాణా ప్రాంతంలో రైతులు బావులు త్రవ్వుకొనేటందుకు గాను ప్రతిబావికి రు. 750 ల చొప్పున సబ్సిడీ ఇచ్చే నిమిత్తం 1959–60 ప్రణాళికలో రు. 9.375 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఈ సంవత్సరంలో 1,250 బావులు త్రవ్వబడతాయని ఆశించ బడుతున్నది. పై మొత్తంలో రు 1.125 లక్షల మొత్తం ఈ జిల్లాలో 150 క్రొత్తబావుల త్రవ్వకం నిమిత్తం ప్రత్యేకించ బడింది.

చిన్న తరహా నీటిపారుదల పనుల అభివృద్ధి పథకం.

చిన్న తరహా నీటి పారుదల వనరులను పునరుద్ధరించి, అభివృద్ధి పరచటం కోసం ఈ జిల్లాకు రు. 0.50 లక్ష మొత్తం కేటాయించ బడింది. ఈ జిల్లాలో గండ్లు పడి, వాడకంలో లేనటువంటి చెరువులు, ముఖ్యంగా ప్రభుత్వం వారిచే స్వాధీనం చేసికోబడిన ఎస్టేట్ల లోనివి, పునరుద్ధరించబడి అభివృద్ధి చేయ బడతాయి.

పశుగణాభివృద్ధి

పశువైద్య శాఖ ప్రధాన కార్యాలయానికి, జిల్లా కార్యాలయాలకు అదనపు సిబ్బంది నియామకం.

పశువైద్య శాఖ కార్యక్రమాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఎక్కువయి పోతున్న పనిని నిర్వహించేటందుకు వీలుగా 1957–58 లో అదనపు

సిబ్బంది నియమించ బడింది. ఈ సంవత్సరంలో ఈ సిబ్బంది కొనసాగించ బడుతుంది. ఇంతేకాక ప్రభుత్వ పశు క్షేత్రాలలోను, ప్రధాన కార్యాలయంలోను, జిల్లా కార్యాలయాలలోను ఇంకా కొంత అదనపు సిబ్బంది నియమించ బడుతుంది. ఇందుకుగాను ఈ జిల్లాకు 1959-60 సంవత్సరానికి 0.06 లక్ష మొత్తం కేటాయించ బడింది.

పశువైద్య శాలల స్థాపన.

జబ్బుతో బాధ పడుతున్న పశువులకు వైద్య సహాయం అందుబాటులో ఉంచడానికి, వాటికి క్రమ పద్ధతిలో చికిత్స చేయడానికి గాను ఈ పథకం క్రింద తెలంగాణ ప్రాంతంలోని ముఖ్యమయిన తాలుకా కేంద్రాలలో స్టేషనరీ పశు వైద్య శాలలను ఏర్పాటు చేసేటందుకు ప్రతిపాదింప బడింది. పశువైద్య సౌకర్యాలు అవసరమయి ఉండి, ప్రజలు లేక స్థానిక పంచాయతీల నుండి విరాళాలు లభించే స్థలాలలో ఈ వైద్యశాలలు ఏర్పాటు చేయబడతాయి. ప్రతి వైద్య శాల కూడ ఒక వెటరినరీ అసిస్టెంటు సర్జను అధ్వర్యంలో పని చేస్తుంది. 1959-60 లో తెలంగాణా ప్రాంతంలోని ఇదివరకే ఏర్పాటు చేయబడిన పశువైద్యశాలలను కొనసాగించడమే కాక మరో నాలుగు వైద్యశాలలు ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింప బడింది. ఇందుకు గాను రు. 0.93 లక్ష కేటాయించ బడింది. ఇందులో రు. 0.106 లక్ష మొత్తం ఈ జిల్లాలో ఒకపాత వైద్య శాలను కొనసాగించటానికి, ఒక క్రొత్త వైద్యశాలను ఏర్పాటుచేయటానికి గాను ప్రత్యేకించ బడింది.

చిన్న తరహా పశువైద్యశాలలు.

అంటువ్యాధులు వ్యాపించకుండా నిరోధించడానికి, జబ్బుపడిన పశువులకు వైద్యసహాయం అందజేయడానికిగాను తెలంగాణా ప్రాంతంలో 1959–60 లో 10 చిన్నతరహా పశువైద్యశాలలను ఏర్పాటు చేయడానికి, ఇదివరకే ఏర్పాటు చేయబడిన పశువైద్యశాలలను కొనసాగించటానికి ప్రతిపాదింప బడింది., ఇందుకు గాను రూ. 1.78 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రూ. 0.23 లక్ష మొత్తంతో ఈ జిల్లాలో మరో 2 చిన్న తరహా పశువైద్యశాలలను ఏర్పాటు చేయటానికి, రెండు పాత పశు వైద్యశాలలను కొనసాగించటానికి ప్రతిపాదింప బడింది.

జిల్లా పశువైద్య శాఖాధికారులకు జీపుల సరఫరా

జిల్లా పశువైద్యశాఖాధికార్లు తమక్రింద పనిచేసే ఉద్యోగులపనిని తనిఖీ చేసి, వారిని అప్రమత్తతతో ఉంచేటందుకుగాను విస్తృతంగా పర్యటనలు జరుపుటకు తరుచుగాను, ఆకస్మికంగాను ఉద్యోగులపని తనఖీచేయుటకు వీలుకల్పించే నిమిత్తం యిదివరకే సరఫరా చేయబడిన జీపులను 1959-60 లో రూ. 0.45 లక్ష వ్యయంతో నిర్వహించుటకు ప్రతిపాదించ బడింది. ఇందులో రూ. 0.0562 లక్ష యీ జిల్లాకు ప్రత్యేకించబడింది.

కీలక గ్రామపథకం

తెలంగాణా ప్రాంతంలో ఇంతకుముందు ఏర్పాటుచేయబడిన కీలక గ్రామ కేంద్రాలను కొనసాగించటానికి, క్రొత్తగా మరోరెండు కేంద్రాలను ఏర్పాటు చేయటానికిగాను 1959-60 ప్రణాళికలో రూ. 3.65 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రూ. 0.366 లక్ష మొత్తం ఈ జిల్లాలోని కీలక గ్రామకేంద్రం కొనసాగింపు నిమిత్తం ప్రత్యేకించ బడింది.

జిల్లా, రాజ్య పశుప్రదర్శనలు

1959-60లో ఒక జిల్లాపశుప్రదర్శన యీజిల్లాలో ఏర్పాటుచేయబడుతుంది. ఇందుకుగాను ప్రణాళికలో రూ. 0.01 లక్ష కేటాయించ బడింది.

రిండెరుపెస్టు వ్యాధినిర్మూలన పథకం

ఈ జిల్లాలో రిండరుపెస్టు వ్యాధిరాకుండా టీకాలు వేయడంద్వారా రక్షణ కల్పించేటందుకుగాను యీఉద్యమాన్ని కొనసాగించే నిమిత్తం రూ. 0.167 లక్ష కేటాయించబడింది.

ఆబోతుల పంపకం

ఈ పథకం క్రింద, 1959-60 లో రూ. 0.05 లక్ష అంచనా వ్యయంతో ఈ జిల్లాలో మాల్వి, ఒంగోలు లేక ముర్రా రకానికి చెందిన 5 ఆబోతులను పంచడానికి ప్రతిపాదింప బడింది.

పశు ప్రథమచికిత్సా కేంద్రాల ఏర్పాటు

పశువైద్యశాస్త్రంలో పట్టభద్రులయినవారి కొరత చాలఎక్కువగా ఉన్నందు వల్ల పశువైద్యశాలలు గాని, చిన్నతరహా వైద్యాలయాలుగాని ఏర్పాటుచేయటానికి వీలుపడలేదు. 1959–60 లో తెలంగాణా ప్రాంతంలో కనీసం 7 పశుప్రథమ చికిత్సాకేంద్రాలను రూ. 0.13 లక్ష వ్యయంతో ఏర్పాటుచేయటానికి ప్రతిపాదింప బడింది. ఇందులో రూ. 0.0183 లక్ష యీ జిల్లాలో ఒక ప్రథమచికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకుగాను ప్రత్యేకించబడింది. ఒక వెటరినరి కాంపౌండరు ఒక అటెండెంటు సహాయంతో పశుప్రథమ చికిత్సా కేంద్రాన్ని నిర్వహిస్తాడు. ఆప్రాంతంలోని చిన్నచిన్న కేసులన్నీ వారేచూస్తారు. ప్రథమచికిత్సా కేంద్రాలను నెలకొల్పేటందు కయ్యేఖర్చులో సగభాగం విరాళాలరూపంలో లభించే స్థలాలలో యీ కేంద్రాలు ఏర్పాటుచేయటం జరుగుతుంది.

అడవులు

ప్రాంతీయ డివిజన్ల ఏర్పాటు, అదనపు సిబ్బంది నియామకం

భూసార రక్షణ కార్యక్రమాన్ని, భూమికోరివేతను అరికట్టే పనులను, అడవులను పెంచే కార్యక్రమాన్ని, అడవులలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని స్వాధీనంచేసుకోబడిన పూర్వపు ఎస్టేటు అడవులకు సంబంధించి సరిహద్దులను ఏర్పరచే పనిని నిర్వహించుటకు గాను 1956-57 లో నియమించబడిన సిబ్బందిని కొనసాగించే నిమిత్తం రూ. 0.032 లక్ష మొత్తం ఈ జిల్లాకు కేటాయించ బడింది.

మెట్టభూములు: భూసారం క్షీణించిన భూములలో అడవుల పెంపకం; భూసారక్షీణతను అరికట్టేటందుకు చర్యలు తీసుకోవడం

ఈ పథకం క్రింద, భూసార క్షీణతవల్ల దెబ్బతిన్నట్టి ప్రభుత్వానికి లేక ప్రయివేటు వ్యక్తులకు చెందిన బంజరు భూములలో అడవులు పెంచడం,

త్రివ్వకం పనిచేయడం జరుగుతున్నది. ఈ సంవత్సరంలో 3,420 ఎకరాలలో అడవులు పెంచే కార్యక్రమాన్ని చేకొనడానికి, ఇంతకుముందే చెట్లు నాటబడిన అడవులను నిర్వహించటానికిగాను రూ. 1.20 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ జిల్లాకు రూ. 0.07 లక్ష మొత్తం కేటాయించబడింది 670 ఎకరాలలో పైపనులు నిర్వహించబడతాయి.

కలప అడవులలో కృత్రిమ పద్ధతిమీద చెట్లపెంపకం

అటవీశాఖవారిచే స్వాధీనం చేసుకోబడిన అటవీ ప్రాంతాల ఉత్పాదక శక్తిని హెచ్చు చేసేటందుకుగాను, చెట్టుచేమ నశించినట్టి ప్రాంతాలలో పునరుద్ధరణ క్షేత్రాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. మేలురకం కలపనిచ్చేటటువంటి, ఆర్థికంగా ఉపయోగ పడేటటువంటి రకాల చెట్లు ఈ ప్రాంతాలలో వేయబడుతున్నాయి. ఇంతేకాక త్రివ్వకం పనికూడ సాగించబడుతున్నది. ఈ జిల్లాలోని 118 ఎకరాల ప్రదేశంలో పునరుద్ధరణ క్షేత్రాల ఏర్పాటుకుగాను యీ సంవత్సరంలో రూ. 0.015 లక్ష మొత్తం కేటాయించ బడింది.

జీడి తోటలు

ఈ పథకం క్రింద, ఈ జిల్లాలో 100 ఎకరాలభూమిలో 1959–60 లో జీడి తోటలను రూ. 0.02 లక్ష వ్యయంతో ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింపబడింది.

భూసార రక్షణ

మెట్టసాగుకు సంబంధించిన పైలట్ ప్రదర్శన ప్రాజెక్టులు

కంటూరు బండింగు (సోలోపుగట్లు) వేయబడిన ప్రాంతాలలో రైతులు మెట్టసాగు పద్ధతుల్ని అవలంబించేటందుకై వారికి ఎకరానికి రూ. 15లు చొప్పున సబ్సిడీ ఇవ్వటానికి ఈ పథకం ఉద్దేశింపబడింది. 20 ప్లాటులుగా ఏర్పర్చబడిన 200 ఎకరాల భూమిలో మెట్టసాగు పద్ధతుల్ని ప్రవేశ పెట్టటానికై ఈ జిల్లాకు రూ. 0.033 లక్ష మొత్తం 1959–60 సంవత్సరానికిగాను కేటాయించ బడింది.

కాంటూరు బండింగు (సొలోపు గట్లువొయడం)

తెలంగాణా ప్రాంతంలో భూములు మిట్టపల్లాలతో కూడుకొని ఉండుట చేత భూసార రక్షణ అనేది చాలా తాలూకాలలో సమస్యగా పరిణమించింది. భూసార క్షీణతను అరికట్టడానికి, తద్వారా పంటదిగుబడిని పెంచడానికి భూమిలో తేమను కాపాడడానికిగాను సొలోపుగట్లు పోయడం, చదునుచేయడం, సొలోపుల వెంబడి దున్నడం, గట్లపై పైర్లు నాటడంవంటి భూసార రక్షణచర్యలు తీసుకో బడుతున్నాయి. మధ్యరకం, తేలికరకం భూముల్లో, అందులోను ముఖ్యంగా ఎర్రఇసుక భూమిలో గట్లుపోసే కార్యక్రమం అమలు జరుపబడుతుంది అర గాణిఉండే ప్రాంతాలనుండే యీ ప్రాంతాలు ఎంపిక చేయబడతాయి. 1955-56 లో ఈ పథకం ప్రారంభించ బడింది. 1956-59 సంవత్సరాల కాలంలో 4,453 ఎకరాల్లో సొలోపుగట్లు వేయబడినాయి. ఈ పనులవల్ల లాభంపొందేవారి నుండి తగినట్టి ఒప్పందం కుదుర్చుకున్న తరువాతనే వ్యవసాయదార్ల పొలాల్లో ఈ పనులు నిర్వహించబడతాయి. తెలంగాణా ప్రాంతంలో 6,900 ఎకరాల భూమిలో సొలోపు గట్లువేయడానికి, అవసరమయిన అదనపు సిబ్బందిని నియమించ డానికి, ప్రస్తుతమున్న సిబ్బందిని కొనసాగించడానికి గాను 1959-60లో రూ. 6.06 లక్షల మొత్తం కేటాయించబడింది.

మత్స్య సంవర్ధన

చేపపిల్లల సరఫరా

చేపల ఉత్పత్తిని అధికంచేసే ఉద్దేశ్యంతో తెలంగాణా ప్రాంతంలోని వివిధ జలాశయాల్లో నిలువచేయటం కోసం ఉత్పత్తికి అవసరమైన చేపలను స్థానికంగా సేకరించటానికి, యితర రాజ్యాలనుండి కొనటానికి ప్రతిపాదింప బడింది. శీఘ్రరవాణా సౌకర్యాల్ని కలిగించే ఉద్దేశంతో ఖమ్మం, నల్లగొండ, అదిలాబాదు జిల్లాలకు సరఫరాచేసే ఉద్దేశ్యంతో మూడు "పిక్ అప్" వ్యానులను కొనుటకుగాను యీ సంవత్సరంలో రూ. 1.00 లక్ష కేటాయించ బడింది.

బెస్తల సహకార సంఘాలకు సహాయం

బెస్తలలో చాలమంది పేదవారు. తెలంగాణాప్రాంతములోని బెస్తల సహకార సంఘాలకు తగ్గింపు ధరలకు నైలాను వలలను సమకూర్చడమే ఈపథకం యొక్క ఆశయం. 40 వలలనుకొని, సక్రమముగా నిర్వహింపబడుతున్న బెస్తల సహకార సంఘాలకు పంపకంచేసే నిమిత్తం 1959–60 సం. లో రూ. 0.10 లక్ష మొత్తం కేటాయింపబడింది, ఇందులో 4 వలలు ఈ జిల్లాలో పంపకం చేయబడతాయి. ఈ వలల ఖరీదు బెస్తలనుంచి 5 సంవత్సరాల కాలంలో, చేపలు పట్టని నెలలను మినహాయించి తేలిక వాయిదాలలో వసూలుచేయబడుతుంది.

నల్లగొండ జిల్లాలో చేపల అభివృద్ధి

ఈ జిల్లాలోని జలాశయాల్లో చేపలను ఎక్కువగా పెంచటం కోసం 1958–59 లో ప్రత్యేక సిబ్బంది నియమించ బడింది. రు. 0.52 లక్ష వ్యయంతో యీ సిబ్బంది 1959–60 లో కొనసాగించబడుతుంది. అదనంగా 6 లక్షల పౌన్ల చేపలుఈసంవత్సరంలోఉత్పత్తి చేయబడతాయని ఆశించబడుతున్నది.

మత్స్య క్షేత్రాలు

1959-60 లో తెలంగాణాలో నాలుగు మత్స్య క్షేత్రాలను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింప బడింది. ఇందుకు రు. 1.30 లక్షల మొత్తం వ్యయమవుతుంది. ఇందులో ఒక మత్స్య క్షేత్రం యీ జిల్లాలో రు. 0.325 లక్ష వ్యయంతో ఏర్పాటు చేయబడుతుంది. చేప పిల్లలను పెంచి వివిధ చెరువులలోను, సాగరాలలోను నిల్వ చేయటానికిగాను యీ మత్స్యక్షేత్రాలు ఉద్దేశించ బడినాయి. ప్రయోగ కార్యక్రమానికిగాను కావలసిన ఉపయోగకరమైన శాస్త్రీయ సమాచారాన్ని కూడ యివి అంద చేస్తాయి.

సహకారోద్యమం, గిడ్డంగులు, మార్కెట్లు

గ్రామీణ పరపతి సంఘాల విస్తరణ.

ఆంధ్ర ప్రాంతంలో అమలులో ఉన్నపథకం పద్ధతిమీదనే ఈ పథకంకూడ రూపొందించ బడింది. తెలంగాణాప్రాంతంలో ఉన్న గ్రామీణ పరపతి సంఘా

లను పునర్వ్యవస్థీకరించటం, పటిష్ఠం చేయటం ఈ పథకం యొక్క ఉద్దేశం. సహకార శాఖ సిబ్బందిని పటిష్ఠం చేయటంద్వారాను, సెంట్రల్ బ్యాంకులు, పెద్ద తరహా సంఘాలు అదనంగా నియమించే పర్యవేక్షక, నిర్వాహక సిబ్బందికి అయ్యే ఖర్చు క్రింద సహాయం చేయటం ద్వారాను ఈ పథకం రెండవ ప్రణాళిక యొక్క మొదటి మూడు సంవత్సరాల కాలంలో అమలుజరుపపడింది. 1959–60 సంవత్సరంలో ఇంతకుముందు నియమించ బడిన సిబ్బందిని కొనసాగించటానికి, తెలంగాణా ప్రాంతంలో క్రొత్తగా 650 చిన్న తరహా సంఘాలను ఏర్పాటు చేయటానికి ప్రస్తుతమున్న 500 చిన్న తరహా సంఘాలను పటిష్ఠం చేయటానికి, నిర్వాహక సిబ్బంది ఖర్చు క్రింద ధన సహాయం చేయటానికి ప్రతిపాదింప బడింది. రు. 300 లక్షల వరకు స్వల్పకాలిక ఋణాల పరిమితిని రు. 30 లక్షల వరకు మధ్యకాలిక ఋణాల పరిమితిని పెంచటానికి కూడ ప్రతిపాదింప బడింది. అపెక్సు బ్యాంకులు కేంద్ర సహకార బ్యాంకులు అప్పు తీసికొనే స్తోమతను ఎక్కువ చేసుకోవటానికి, తద్వారా అవి అప్పులిచ్చే సౌకర్యాన్ని అధికం చేసుకోవటానికి వీలు కలిగించే నిమిత్తం వాటి వాటా మూలధనాల క్రింద ఇంకా ఎక్కువగా ప్రభుత్వం డబ్బును ఇవ్వడానికి ప్రతిపాదింప బడింది. ఇపుడున్న జిల్లాకార్యాలయాన్ని రెండు డిప్యూటీ రిజిష్ట్రార్ల సర్కిళ్లుగా పునర్వ్యవస్థీకరించ బడతాయి. డిప్యూటీ రిజిష్ట్రార్లకు సహాయపడే నిమిత్తం సహకార సబ్ రిజిష్ట్రార్లు, సీనియరు, జూనియరు ఇనస్పెక్టర్లతో కూడిన అదనపు సిబ్బంది నియమించ బడుతుంది. కార్యనిర్వాహక శాఖనుండి ఆడిటు శాఖను విడతీసే పథకం కూడా యీ సంవత్సరంలోనే అమలు జరుప బడుతుంది.

ఈ కార్యక్రమం క్రింద ఈ జిల్లాలో క్రొత్తగా 130 చిన్న తరహా సంఘాలు ఏర్పాటు చేయబడతాయి. ప్రస్తుతమున్న 55 చిన్న తరహా సంఘాలు పటిష్ఠం చేయబడతాయి. పాత సంఘాల్లో 23,800 మంది సభ్యులు, క్రొత్త సంఘాల్లో 3, 900 మంది సభ్యులు చేర్చుకోబడతారు. రు. 50 లక్షల వరకు స్వల్పకాలిక ఋణాలు, రు. 10 లక్షల వరకు మధ్యకాలిక ఋణాలు ఇవ్వబడతాయి

పై కార్యక్రమం అమలు జరపటం కోసం ఈ జిల్లాకు రు. 1,30,447 లు కేటాయించ బడినాయి. ఆ డబ్బు క్రిందివిధంగా వినియోగించ బడుతుంది.

		రూపాయలు.
1)	చిన్నతరహా సంఘాలకు సబ్సిడీ	
	(ఏ) 1958–59 లో ప్రారంభించ బడిన సంఘాలకు.	4,000
	(బి) 1959–60 లో ఏర్పాటు చేయబడ బోయే క్రొత్త సంఘాలకు...	6,700
2)	పెద్ద తరహా సంఘాలకు సహాయం.	11,900
3)	సెంట్రలు బ్యాంకులకు సహాయం.	
	(ఎ) సెక్రటరీగా నియమించ బడిన కో-ఆపరేటివ్ సబ్- రిజిష్ట్రారు జీతభత్యాలకు. .	6.600
	(బి) ఎక్జిక్యూటివ్ ఆఫీసరుగా పనిచేయుటకు నియమించ బడిన సీనియరు ఇనస్పెక్టరు జీత భత్యాలకు.	3,000
	(సి) గత సంవత్సరాల్లో నియమించబడిన సూపరువైజరుల జీతభత్యాలకు...	5,000
	(డి) ఈ సంవత్సరంలో నియమించ బడే సూపర్‌వైజరుల జీతభత్యాలకు.	8,000
	(ఇ) అకౌంటెంటు, లోయరు డివిజను గుమాస్తా, మొదలైన సిబ్బంది జీత భత్యాలకు	5,600
4)	అదనపు సిబ్బంది జీత భత్యాలకు —	
	(ఏ) 1957–58లో అదనంగా నియమించ బడిన సేల్ ఆఫీసర్లకు....	2,167
	(బి) 1957–58లో అదనంగా నియమించ బడిన ఆడిట్ సిబ్బందికి	20,000

(సి)	సహకార సబ్ రిజిష్ట్రారు, టైపిస్టు, జవానుకు	5,200
(డి)	1958-59 లో అదనంగా నియమించ బడిన ఆడిటు సిబ్బందికి.	21,000
(ఇ)	రెండు కో-ఆపరేటివ్ సర్కిళ్లగా జిల్లాలను విభాగించడానికి.	24,550
(ఎఫ్)	అదనపు తాలూకా ఇనస్పెక్టర్లకు.	14,980
(జి)	సర్కిలుకు ముగ్గురు సహకార సబ్ రిజిష్ట్రార్లు, ఇద్దరు సీనియర్ ఇనస్పెక్టర్లు, ఇద్దరు జూనియరు ఇనస్పెక్టర్ల చొప్పున అన్ని సర్కిళ్లకు అదనపు సిబ్బందికి.	36,456
(హెచ్)	1959-60 లో క్రొత్తగా ఏర్పాటు చేయబడబోయే ప్రతి సర్కిలుకు సహకార సబ్ రిజిష్ట్రార్లు టైపిస్టు మొదలగు వారికి.	5,300
	మొత్తం.	1,80,447

భూమి తనఖా బ్యాంకుల అభివృద్ధి

ఈ పథకం క్రింద తెలంగాణా ప్రాంతంలో క్రొత్తగా ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులను ఏర్పాటు చేయటానికి దీర్ఘకాలిక ఋణాలు అధికంగా ఇవ్వటానికి తలపెట్టబడింది. 1957-58 లోను, 1598-59 లోను ఈ పథకం అమలు జరుపబడింది. క్రొత్తగా 14 ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులు ఏర్పాటు చేయబడినాయి. రు. 19.32 లక్షల వరకు దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వబడినాయి. ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులను ఏర్పాటుచేయటం, పర్యవేక్షిం

చటం, తనఖీచేయటం నిమిత్తం సహకార సబ్ రిజిస్ట్రార్లు, సీనియరు ఇనస్పెక్టర్లు, సూపరువైజరులతో కూడిన అదనపు సిబ్బంది కూడ నియమించబడింది.

ఈ సంవత్సరంలో ఈ జిల్లాలో రు. 6.00 లక్షలవరకు దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వబడతాయి. ఒక భూమి తనఖాబ్యాంకు ఏర్పాటుచేయబడుతుంది. ఈ సంవత్సరంలో రు. 0.152 లక్ష మొత్తం ఈ జిల్లాకు కేటాయించ బడింది. అది క్రింది విధంగా వినియోగించ బడుతుంది.

	రూపాయలు, లక్షలలో
1. నిర్వాహక సిబ్బందిక్రింద ఖర్చు.	
(ఏ) ముందు సంవత్సరాల్లో ఏర్పాటుచేయ బడిన పాత బ్యాంకులకు	0.070
(బి) ఈ సంవత్సరంలో ఏర్పాటుచేయ బడబోయే క్రొత్త బ్యాంకులకు	0.030
2. చిల్లర ఖర్చులక్రింద బ్యాంకులకు సబ్సిడీ.	0.013
3. భూమి తనఖా బ్యాంకుల పని కోసరం నియమించబడే సహకార సబ్ రిజిస్ట్రార్లు జవానుల క్రింద ఖర్చు.	
(ఏ) ముందు సంవత్సరాల్లో నియమించబడిన పాత సిబ్బంది క్రింద.	—
(బి) 1959-60 లో నియమించబడే క్రొత్త సిబ్బందిక్రింద.	0.039
మొత్తం.	0.152

సహకార మార్కెటింగు అభివృద్ధి

వ్యవసాయదార్లకు స్టోరేజి, గిడ్డంగి, ప్రోసెసింగు, మార్కెటింగు సౌకర్యాలను కలిగించటం ద్వారా సహకార మార్కెటింగును అభివృద్ధిచేయడం ఈ

పథకం క్రింద ఉద్దేశించబడింది. రెండవ ప్రణాళిక యొక్క మొదటి మూడు సంవత్సరాలకాలంలోను ఇది అమలు జరుపబడింది. 39 మార్కెటింగు సంఘాలు ఏర్పాటు చేయబడినాయి. అంతేకాక గిడ్డంగులు మొదలయిన వాటిని నిర్మించ డానికి ఆర్థికసహాయం కూడ చేయబడింది.

ఈ సంవత్సరంలో తెలంగాణా ప్రాంతంలో మరో 10 సహకార మార్కెటింగు సంఘాలను ఏర్పాటుచేయడానికి. మార్కెటింగు సంఘాలవాటా మూలధనం క్రింద రు. 7 లక్షలను ఇవ్వడానికి ప్రతిపాదింపబడింది. ఇంతేకాక గిడ్డంగుల నిర్మాణానికి ఆర్థికసహాయం కూడ చేయబడుతుంది. సహకార మార్కెటింగు విషయాలకు సంబంధించి సీనియరు ఇనస్పెక్టర్లకు శిక్షణ కూడ ఇవ్వబడుతుంది. ఈ సంవత్సరంలో క్రింది కార్యక్రమాలు ఈ జిల్లాలో అమలు జరుపబడతాయి.

1. క్రొత్తగా ఒక మార్కెటింగు సంఘం ఏర్పాటుచేయటం.

2. ఫలసాయంపై రు. 16.00 లక్షల వరకు ఋణాలు ఇవ్వడం.

3. క్రొత్తగా ఎర్పాటుచేయబడే మార్కెటింగు సంఘాలద్వారా మూడు గిడ్డంగుల నిర్మాణం.

4. క్రొత్తగా ఏర్పాటు చేయబడే పెద్ద తరహా సంఘాలద్వారా మూడు గిడ్డంగుల నిర్మాణం.

5. రెండు ప్రాసెసింగు ప్లాంటులను నెలకొల్పటం.

పై కార్యక్రమాన్ని అమలు పరచటంకోసం ఈ జిల్లాకు రు. 3.492 లక్షల మొత్తం కేటాయించబడింది. అది క్రింది విధంగా వినియోగించబడుతుంది.

	రూపాయలు లక్షలలో.
1. మార్కెటింగు సంఘాలకు వాటా మూలధనం క్రింద	0.300
2. ఇదివరలో ఏర్పాటుచేయబడిన మార్కెటింగు సంఘాల నిర్వాహక సిబ్బంది క్రింద సబ్సిడీ.	0.076

3.	ఈ సంవత్సరంలో ఏర్పాటుచేయబడే మార్కెటింగు సంఘాల నిర్వాహక సిబ్బంది క్రింద పబ్బిడీ.	0.016
4.	పెద్ద తరహా సంఘాలకు గిడ్డంగులు.	
	(ఎ) ఇదివరలో ప్రారంభించబడిన గిడ్డంగుల నిర్మాణం పూర్తి చేయటానికి	—
	(బి) 1959-60 లో నిర్మించే గిడ్డంగులకు.	0.450
5.	మార్కెటింగు సంఘాలకు గిడ్డంగులు.	
	(ఏ) ఇదివరలో ప్రారంభించబడిన గిడ్డంగుల నిర్మాణం పూర్తి చేయటానికి	—
	(బి) ఈ సంవత్సరంలో నిర్మించే గిడ్డంగులకు.	0.650
6.	ప్రాసెసింగు ప్లాంటులు స్థాపించుటకు	1.500
	మొత్తం.	3.492

పరిశోధన, పరిశీలన, గణాంకవివరాలు

ఈ పథకం క్రింద సహకారశాఖలో ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటుచేయబడుతుంది. సహకార శాఖ ద్వారా అమలు జరుపబడే వివిధ పథకాల మూలంగా ప్రజలకు కలిగిన ప్రయోజనాన్ని, ఆ పథకాలను అమలు జరపడంలో తెలియవచ్చిన అనుభవాన్ని పరిశీలించడానికి, సూత్ర విధానాలను రూపొందించడానికి, సహకార వ్యవస్థలో లోటుపాట్లు ఏమన్నా ఉంటే వాటిని సరిదిద్దుకొనేటందుకు మార్గాలను సూచించడానికి ఈ విభాగం కృషిచేస్తుంది. 1957-58 లో 20 మంది సీనియరు ఇనస్పెక్టర్లను జిల్లాలలో నియమించడం ద్వారాను, గణాంక వివరాల సేకరణ సంకలనం చేయటంకోసం ప్రధాన కార్యాలయంలో ఒక విభాగం ఏర్పాటుచేయడం ద్వారాను ఈ పథకం అమలు జరుపబడింది. 1958-59 లో ఇది కొనసాగించబడింది.

1959-60 సంవత్సరంలో డిప్యూటీరిజిస్ట్రారు గ్రేడులో ఒక స్టాటిస్టీషియను ఇద్దరు సీనియరు ఇనస్పెక్టర్లు, ఇద్దరు జూనియరు ఇనస్పెక్టర్లు, ఇద్దరు జవానులతో కూడిన అదనపు సిబ్బందిని జిల్లాలలోని సిబ్బందికి సూచన లివ్వటానికి,నియంత్రిణ చేయడానికి గాను రిజిష్ట్రారు కార్యాలయంలో నియమించేటందుకు, కొత్త సర్కిళ్లకు 12 మంది సీనియరు ఇనస్పెక్టర్లను, ప్రతి సర్కిలు ఆఫీసుకు ఒక్కొక్కరు చొప్పున 46 మంది లోయరు డివిజను గుమస్తాలను నియమించేటందుకు ప్రతిపాదింపబడింది. కొత్త విధానాలను రూపొందించి వాటిని అమలు పరచడానికి పద్ధతులను రూపొందించడానికిగాను సహకార శాఖలో పరిశోధన పరిశీలన, ప్రచార విభాగం ఒకటి ఏర్పాటు చేయబడుతుంది. మొట్టమొదటగా ముగ్గురు సహకార సబ్-రిజిస్ట్రార్లు, ముగ్గురు జవానులతో కూడిన సిబ్బంది ఈ విభాగంలో ఏర్పాటు చేయబడుతుంది. పై కార్యక్రమాన్ని అమలు జరపటంకోసం ఈ సంవత్సరం ప్రణాళికలో రు. 1.70 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.34 లక్ష మొత్తం ప్రధాన కార్యాలయంలో నియమించబడే సిబ్బంది ఖర్చు క్రింద, ప్రచారం మొదలయిన వాటి కయ్యేఖర్చు క్రింద ప్రత్యేకించబడింది. మిగిలిన రు. 1.36 లక్షలలో రు. 6,044 లు ఈ జిల్లాలో నియమించబడే సిబ్బంది ఖర్చు క్రింద కేటాయించబడింది.

సహకార సంఘాల సభ్యులకు, పంచాయితీదార్లకు శిక్షణ.

అఖిల భారత సహకార యూనియనుద్వారా భారత ప్రభుత్వం వారిచే ప్రతిపాదింపబడిన పథకం నమూనాలో ఈ పథకం రూపొందించబడింది. ఈ పథకం క్రింద సహకార సిద్ధాంతం యొక్క మూల సూత్రాలనుగురించి, ఆచరణనుగురించి, లెక్కలను తయారు చేయటం గురించి, సహకార సంస్థల నిర్వహణ గురించి, గ్రామీణ పరపతిసంఘాల సభ్యులకు రెండు, మూడు రోజుల పాటు, పంచాయతీ దారులకు ఒక వారం రోజులపాటు, సహకార సంఘాలలో జీతంతో పనిచేసే వారికి 5 లేక 6 వారాల పాటు శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ జిల్లాలో 100 మంది సభ్యులకు, 300 మంది పంచాయతీ దారులకు, 40 మంది కార్యాలయోద్యోగులకు శిక్షణ ఇవ్వటం కోసం 1959-60 లో రు. 7,246 లు కేటాయించబడినాయి.

సహకార వ్యవసాయం

సహకార వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేయటంద్వారాను వాటా మూలధనంక్రింద ఎద్దులు కొనుక్కోటానికి, భూమిని సాగులోనికి తెచ్చి అభివృద్ధి చేయటానికి, వ్యవసాయ పరికరాలు మొదలయిన వాటిని కొనుక్కోవటానికిగాను ఋణాల రూపంలోను, గ్రాంట్ల రూపంలోను, ధనసహాయం చేయటంద్వారాను భూముల్లేని వ్యవసాయ కూలీలకు భూములలో పునరావాసం కల్పించటానికి ఈ పథకం క్రింద ప్రతిపాదింప బడింది. ఇందుకుగాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రూ. 2.22 లక్షల మొత్తం కేటాయింప బడింది. ఇందులో రూ. 1.34 లక్షలు ఆంధ్ర ప్రణాళిక క్రింద, రూ. 0.88 లక్ష తెలంగాణా ప్రణాళిక క్రింద కేటాయించ బడ్డాయి. సహకార వ్యవసాయానికి సంబంధంచిన పనిని నిర్వహించటానికై ప్రధాన కార్యాలయంలో నియమించబడిన సిబ్బంది జీతభత్యాల క్రింద పై మొత్తంలో రూ. 0.28 లక్ష ప్రత్యేకించబడింది. మిగత మొత్తంలో రూ. 6,500 లు ఈ జిల్లాకు కేటాయించ బడినాయి. ఈ జిల్లాలో ఈ సంవత్సరంలో ఏర్పాటుచేయబడబోయే సంఘాలకు ఆర్థిక సహాయం చేయటానికి ఈ ధనం వినియోగించ బడుతుంది. ఈ జిల్లాలో ఒక క్రొత్తసంఘం ఈ సంవత్సరంలో 30 మంది సభ్యులతో ఏర్పాటు చేయబడుతుంది. 50 ఎకరాల భూమి సాగు చేయబడుతుంది.

రాజ్య గిడ్డంగి సంస్థ


దేశంలో గిడ్డంగుల నిర్మాణావశ్యకతను గురించి పెక్కు కమిటీలు, కమిషన్లు అనేకసార్లు నొక్కిచెప్పాయి. అవి పరపతి సంఘాలకు పరపతేతర సంఘాలకు మధ్య చక్కని సారథ్యం వహిస్తాయి. ఈ విషయం దృష్ట్యా భారత ప్రభుత్వంవారు వేరుహౌసింగు కార్పొరేషను (గిడ్డంగి సంస్థను) ఏర్పాటుచేశారు. దీని కనుగుణంగా తమ తమ రాజ్యాలలో రాజ్య గిడ్డంగి కార్పొరేషన్లు ఏర్పాటు చేయవలసిందిగా రాజ్యప్రభుత్వాలు కోరబడినాయి. ఈ కార్పొరేషన్లు వేరు హౌసింగు బోర్డు అజమాయిషీక్రింద పనిచేస్తాయి. ఈ గిడ్డంగులు ఇచ్చే రసీదులు నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్సుగా పరిగణించబడతాయి. ఈ గిడ్డంగులలో వ్యవసాయోత్పత్తులను నిలుపచేసుకొనే వారికి ఇవి ఇచ్చే రసీదులు ధరావతుగా ఉంచుకొని బ్యాంకులు అప్పులను ఇస్తాయి. రాజ్యగిడ్డంగి సంస్థ ఒకటి ఈ రాజ్యంలో

ఏర్పాటుచేయబడింది. ఈ సంస్థవాటా మూలధనంక్రింద ప్రభుత్వంవారు రూ. 2.50 లక్షల మొత్తం ఇచ్చారు. ఈ సంస్థకు వాటా మూలధనం క్రింద మరికొంత డబ్బు ఇచ్చేటందుకుగాను ఈ సంవత్సరంలో ఆంధ్ర ప్రాంతాలకలో రూ. 5 లక్షలు తెలంగాణా ప్రజాళికలో రూ. 5 లక్షలు కేటాయించ బడినాయి. ఈ పథకం క్రింద ఈ జిల్లాలోని రైతులకుకూడ లాభం చేకూరుతుంది.

జాతీయ విస్తరణ సేవా కేంద్రాలు
సామాజికాభివృద్ధి కేంద్రాలు

1959 మార్చి అంతంనాటికి ఈ జిల్లాలో 5 మొదటిదశ బ్లాకులు, 3 సామాజికాభివృద్ధి బ్లాకులు, రెండు ప్రీ-ఎక్స్టెన్షన్ బ్లాకులు ఉన్నాయి. వీటి వైశాల్యం 3,302.42 చదరపు మైళ్లు. ఈ కేంద్రాలలోని గ్రామాల సంఖ్య 705. ఇందు నివశించే జనాభా సంఖ్య6,81,816. భారత ప్రభుత్వంవారి నిర్ణయానుసారంగా 1959 ఏప్రిలు నెలనుండి ఏర్పాటు చేయబడబోయే ప్రతిబ్లాకులో కూడ ప్రీ-ఎక్స్టెన్షన్ కార్యక్రమం క్రింద ఒక సంవత్సరంపాటు వ్యవసాయ విషయాలను గురించి తీవ్రకృషిచేయాలి.

అదేప్రకారం యీ జిల్లాలోని నారాయణపూరు బ్లాకులో 1-4-58 నుండి, హుజూరునగరు బ్లాకులో 2-10-1958 నుండి ప్రీ-ఎక్స్టెన్షన్ కార్యక్రమం మొదలుపెట్టబడింది. 1-4-58 నాడు పై కార్యక్రమం మొదలు పెట్టబడిన బ్లాకు 1-4-1959 నాటికి, మొదటి దశబ్లాకుగా రూపొందింది, 2-10-58 నాడు పై కార్యక్రమం మొదలుపెట్టబడిన బ్లాకు 2-10-1959 నాటికి మొదటిదశ బ్లాకుగా రూపొందించ బడుతుంది. ఇవికాక మిర్యాలగూడ దేవరకొండ, పెద్దవూర సామాజికాభివృద్ధి బ్లాకులు 1-4-59 నాటికి రెండవదశ బ్లాకులుగా రూపొందాయి. 1959-60 లో యీ రాజ్యానికి 36 ప్రీ-ఎక్స్టెన్షన్ బ్లాకులు కేటాయించబడినాయి. ఇందులో 18 బ్లాకులు 1-4-1959 నాడు మిగతవి 2-10-1959 నాడు ప్రారంభించ బడినాయి. ఇందులో నల్లగొండ, ఆలేరు బ్లాకులు యీ జిల్లాలో ఉన్నాయి. ఇవి వరుసగా 1-4-59 నాడు, 2-10-59 నాడు ప్రారంభించ బడినాయి ఈ కారణంగా 1-4-1959 నాటికి ఈ జిల్లాలో 6 మొదటిదశబ్లాకులు, 3 రెండవదశ బ్లాకులు, రెండు ప్రీ-ఎక్స్టెన్షన్ బ్లాకులు ఉన్నాయి.


నల్లగొండ జిల్లా
1.4.59 తేదీ నాటికి ఉన్న
సామాజికాభివృద్ధి ప్రాంతాలు
సూచన
జిల్లా సరిహద్దు
తాలూకా సరిహద్దు
బ్లాకు సరిహద్దు
బ్లాకు కేంద్రం
మొదటి దశ బ్లాకులు
రెండవ దశ బ్లాకులు
ప్రీ ఎక్స్టెన్షన్ బ్లాకులు
మెదకు జిల్లా
వరంగల్లు జిల్లా
ఖమ్మం జిల్లా
కృష్ణా జిల్లా
గుంటూరు జిల్లా
మహబూబునగరు జిల్లా
దేవరకొండ
నల్లగొండ

ఈ జిల్లాలో సామాజికాభివృద్ధి కార్యక్రమాన్ని అమలు జరపటం కోసం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 4,21,600 లు ఋణాల పద్దు క్రింద, రు. 9,32,400 లు గ్రాంట్ల పద్దు క్రింద—మొత్తం రు 13,54,000 లు కేటాయించ బడినాయి.

1–4–1959 వ తేది నాటికి ఈ జిల్లాలో ఉన్న సామాజికాభివృద్ధి బ్లాకులను చూపే పటం ప్రక్క పుటలో ఇవ్వబడింది.

పంచాయతీలను పటిష్ఠం చేయటం

సిబ్బందికి సంబంధించిన పథకం

పంచాయతీలను పటిష్టంచేసే ఉద్దేశంతో జిల్లా స్థాయిలో జిల్లా పంచాయతీ ఆఫీసరును, రెవిన్యూడివిజను స్థాయిలోడివిజనలు పంచాయతీ ఆఫీసరును, తాలూకా స్థాయిలో బ్లాకు ప్రాంతాలను మినహాయించి డిప్యూటీ పంచాయతీ ఆఫీసరును, బ్లాకు స్థాయిలో ఎక్స్టెన్షన్ ఆఫీసర్లను నియమించటం ద్వారా 1958–59 సంవత్సరంలో పంచాయతీలనిర్వహణకు సంబంధించిన పరిపాలనా యంత్రాంగం పునర్వ్యవస్థీకరించబడింది. 1959–60 ప్రణాళికలో ఈ పథకం క్రింద రు. 8.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.120 లక్ష మొత్తం ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషను కార్యాలయంలో నియమించ బడిన సిబ్బందిని కొనసాగించేటందుకు, రు. 0.191 లక్ష మొత్తం పశ్చిమ తూర్పు ఇనస్పెక్టింగ్ ఆఫీసర్ల కార్యాలయాల్లో నియమించబడిన అదనపు సిబ్బం దిని కొనసాగించేటందుకు గాను ప్రత్యేకించబడింది. అధిక వ్యయం అయ్యే జిల్లాలకుకు పంపకంచేసే నిమిత్తం రు. 0.524 లక్షమొత్తం ఇనస్పెక్టరు జనరలు ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ ఆధీనంలో ఉంచబడింది. మిగిలిన రు. 7.165 లక్షల మొత్తంలో రూ. 0.3500 లక్ష 1958–59 లో ఈ జిల్లాలో నియమించబడిన అదనపు సిబ్బంది కొనసాగింపు నిమిత్తం ప్రత్యేకించబడింది.

శిక్షణకు సంబంధించిన పథకం

ఈ పథకం క్రింద సామర్లకోట, రాజేంద్రనగరులలోని ఎక్స్టెన్షన్ శిక్షణ కేంద్రాలలో పంచాయితీలకు గాను నియమించబడిన డిప్యూటీ పంచాయతీ

ఆఫీసర్లకు, డివిజనల్ పంచాయతీ ఆఫీసర్లకు పరిపాలన నిర్వహణ విషయంలో శిక్షణ ఇచ్చేటందుకు ప్రతిపాదింపబడింది. ఈ శిక్షణ రెండు మాసాలపాటు ఇవ్వబడుతుంది. తడవకు 40 మంది ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వబడుతుంది. మొత్తం 390 మంది పై వర్గాలకు చెందినట్టి ఆఫీసర్లకు 1959-60లో శిక్షణ ఇవ్వబడుతుంది. ఇందుకుగాను ప్రణాళికలో రు. 2.90 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ జిల్లాలోని ఆఫీసర్లకు కూడా ఈ పథకం క్రింద శిక్షణ ఇవ్వబడుతుంది.

బహుళార్థ సాధక ప్రాజెక్టు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు

నాగార్జునసాగరు ప్రాజెక్టు కోసం రెండవ ప్రణాళికలో కేటాయించబడిన రు. 3,230 లక్షల మొత్తంలోను రు. 1099.61 లక్షల మొత్తం ఆనకట్టకుడి ఎడమ కాలవలకు సంబంధించిన పనులకుగాను ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాల కాలంలో ఖర్చు చేయబడింది. ఈ ప్రాజెక్టు పని కొనసాగింపు కోసం 1958-59 లో రు. 700 లక్షలు (యిది యిప్పుడు రు. 850 లక్షలకు పెంచబడింది) మొత్తం కేటాయించబడింది. ఈమొత్తం అంతా ఖర్చుపెట్టబడుతుందని ఆశించబడుతున్నది. 1959-60 లో యీ ప్రాజెక్టు పని కొనసాగించటానికి ప్రణాళికలో రు. 700 లక్షల మొత్తం కేటాయించబడింది.

పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల పనులు

పెద్ద తరహా, మధ్య తరహా నీటిపారుదల పనుల నిర్వహణ కోసం ఈ జిల్లాకు రు. 66.10 లక్షల మొత్తం 1959-60 సంవత్సరానికి కేటాయించ బడింది. వివరాలు క్రింద ఇవ్వబడినాయి.

వరుస సంఖ్య.	ప్రాజెక్టుపేరు.	1959-60 లో కేటాయింపు (రూపాయలు లక్షలలో)	ఉద్దేశం	నీటిపాదల జరిగే విస్తీర్ణం (ఎకరాలలో.)
1.	భీమనపల్లి ప్రాజెక్టు	0.10		1,400
2.	మూసీప్రాజెక్టు	66.00	ప్రధాన కాలువలు, బ్రాంచి కాలువలు, సరఫరా కాలువల త్రవ్వటం, మేనరీ పనులు	12,000

విద్యుచ్ఛక్తి

తెలంగాణా హైడ్రోథర్మల్ పథకం

(1) రామగుండం థర్మల్ పథకం క్రింద పనులు, (2) నిజాంసాగరు జల విద్యుచ్ఛక్తి పథకము క్రింద పనులు (3) సిటీ సర్కిల్ పునర్వ్యవస్థీకరణ- ఇవన్నీ ఈ సమగ్ర పథకం క్రిందకు తేబడినాయి. తెలంగాణాకు సమగ్రమైన గ్రిడ్ నొక దానిని ఏర్పాటు చేయటం కోసం అవసరమైన అదనపు ట్రాన్స్ మిషను లైన్లను వేయటం, సబ్ స్టేషనులను నిర్మించటం కూడ ఈ పథకంక్రింద జరుగుతుంది. ఈ ప్రాంతంలో ఉన్న అన్ని జల విద్యుచ్ఛక్తి కేంద్రాలను కలిపి విద్యుచ్ఛక్తి వనరులను అభివృద్ధి చేయటమే ఈ పథకం యొక్క ఉద్దేశ్యం. హైదరాబాదు, సికిందరాబాదు నగరాల్లో రోజు రోజుకు ఎక్కువవుతున్న విద్యుచ్ఛక్తి అవసరాలను తీర్చటం కోసం విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లను అభివృద్ధి చేయటం కూడ ఈ పథకం క్రింద ఉద్దేశించబడింది. ప్రణాళికలో 1959-60 సంవత్సరానికి ఈ పథకం క్రింద రు. 100.59 లక్షల మొత్తం కేటాయించ బడింది. అది క్రింది పనులకుగాను వినియోగించ బడుతుంది.

1. ఎల్లగడ్డ—విజయవాడ 132 కె. వి. లైను,
2. కరీంనగరు—సిద్దిపేట. 66 కె. వి. లైను (రెండవ సర్క్యూటు)
3. దాదాపు 200 మైళ్ల 33 కె. వి. గ్రిడ్ సబ్‌ట్రాన్సు మిషను లైన్లు.
4. దాదాపు 500 మైళ్ల 11 కె. వి. ట్రాన్సుమిషనులైన్లు
5. హుస్సేనసాగరు విద్యుచ్ఛక్తి కేంద్రంలో అదనపు బాయిలరును ఏర్పాటు చేయటం కోసం సివిల్ పనులను ప్రారంభించడానికి.
6. నగర విద్యుచ్ఛక్తి సరఫరాలకు అభివృద్ధి పనులు.

కేటాయించబడిన రు.100,59 లక్షలలో ఈజిల్లా వాటా రు.3.65 లక్షలు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

1959-60 లో రు. 75.54 లక్షల వ్యయంతో తెలంగాణా ప్రాంతంలో 100 పట్టణాలకు, గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటకు ప్రతిపాదింప బడింది. ఇందులో 11.34 లక్షల మొత్తం ఈ జిల్లాకు ప్రత్యేకించ బడింది. ఈ మొత్తంతో 15 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం జరుగుతుంది.

20 సహకార పరిశ్రమ కేంద్రాలను ఏర్పాటు చేయటం

నిరుద్యోగ సమస్యను పరిష్కరించటానికి, నిత్యావసరాలకు పనికి వచ్చే వస్తువులను తయారు చేయటానికిగాను ఈ పథకం క్రింద 20 సహకార పరిశ్రమ కేంద్రాలు ఏర్పాటు చేయబడినాయి. ఇందులో 19 హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాల్లోను, ఒకటి నల్లగొండ జిల్లాలోను ఏర్పాటు చేయబడినాయి. వేయి మందికి పైగా పనివారికి ఇందు మూలంగా లాభం చేకూరింది. ఈ కేంద్రాలను వర్తమాన సంవత్సరంలో కొనసాగించటానికి ప్రతిపాదింప బడింది. ఇందుకు గాను రు. 0.48 లక్ష మొత్తం కేటాయించ బడింది. ఈ కేంద్రాలు ఈ సంవత్సరంలో రు. 5 లక్షలు విలువ చేసే వస్తువులను తయారు చేస్తాయని ఆశించ బడుతున్నది.

గ్రామీణ పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు

చిన్నతరహా పరిశ్రమలు

పది సహకార పరిశ్రమ కేంద్రాలను ఏర్పాటు చేయటం

సామాన్య సౌకర్యాలను పనివారందరికి అందుబాటులో ఉంచటం వల్ల వారు మేలురకం వస్తువులను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయటానికి వీలు చేకూరుతుంది. అట్టి సౌకర్యాలను కలిగించే నిమిత్తం తెలంగాణా ప్రాంతంలో పది సహకార పరిశ్రమ కేంద్రాలు 1957-58 లో ఏర్పాటు చేయబడినాయి. ఈ కేంద్రాలలో దాదాపు 200 మందికి పని కల్పించ బడింది. ఈ పథకం కోసం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.24 లక్ష మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0.024 లక్ష మొత్తం ఈ జిల్లాలో ఏర్పాటు చేయబడిన కేంద్రాల కొనసాగింపు నిమిత్తం ప్రత్యేకించ బడింది.

పరిశ్రమలకు హైదరాబాదు ప్రభుత్వ సహాయచట్టం క్రింద ఋణాలు

చిన్న తరహా పరిశ్రమలను అభివృద్ధి చేసేటందుకుగాను ప్రయివేటు రంగంలోని పారిశ్రామికులకు పరిశ్రమలకు ప్రభుత్వ సహాయచట్టం (స్టేటు ఎయిడు టు ఇండస్ట్రీస్ చట్టం) క్రింద ఋణాలు ఇవ్వటం కోసం రెండవ ప్రణాళికలో రు. 37.40 లక్షల మొత్తం కేటాయించ బడింది. మొదటి మూడు సంవత్సరాల్లోను రు. 20.78 లక్షల మొత్తం ఋణాలుగా పంపకం చేయబడింది. ఈ సంవత్సరంలో రు. 7.00 లక్షలు ఈ పథకం క్రింద ఋణాలుగా ఇవ్వటం జరుగుతుంది. ఈ పథకం వల్ల ఈ జిల్లాలోని పారిశ్రామికులకు కూడ లాభం చేకూరుతుంది.

పరిశ్రమల శాఖ డైరెక్టరు కార్యాలయాన్ని పటిష్ఠం చేయటం (జిల్లాల సిబ్బందికి మాత్రం చేయబడిన కేటాయింపు)

రెండవ పంచవర్ష ప్రణాళికలో పేర్కొనబడిన వివిధ పథకాలను జిల్లా స్థాయిలో సక్రమంగాను, సమర్థవంతంగాను అమలు జరిపేటందుకు గాను పరిశ్రమల శాఖను పటిష్ఠం చేసే ఉద్దేశంతో తెలంగాణా ప్రాంతం కోసం రెండవ ప్రణాళికలో రు. 6.10 లక్షల మొత్తం కేటాయించ బడింది. 1957-58,1958-59 లలో కొంత అదనపు సిబ్బంది జిల్లాలలో నియమించ బడింది. ఈ సిబ్బందిని కొనసాగించేటందుకు మరికొంత అదనపు సిబ్బందిని నియమించేటందుకు గాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 2.25 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో కొంత డబ్బు యీ జిల్లాలో వినియోగించ బడుతుంది.

పరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరెక్టర్లకు జీపుల సరఫరా

వివిధ పథకాలను సమర్థవంతముగా అమలు జరిపేటందుకు వీలు కల్పించే నిమిత్తం తెలంగాణా ప్రాంతంలోని తొమ్మిది జిల్లాలలోను పనిచేస్తున్న పరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరక్టర్లు తొమ్మిది మందికి 1958-59 లో జీపులు సరఫరా చేయ బడినాయి. ఈ జీపుల నిర్వాహణ కోసం యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.30 లక్ష మొత్తం కేటాయించ బడింది. ఇందులో ఒక జీపు యీ జిల్లాలో ఉపయోగించ బడుతున్నది.

బ్లాకు ప్రాంతాలలో నియమించ బడిన పరిశ్రమల విస్తరణాధి కార్లకు జీతాలు

బ్లాకుప్రాంతాలలో నియమించ బడిన పరిశ్రమల విస్తరణాధికార్ల జీతాల క్రింద 1959–60 ప్రణాళికలో రు. 3.06 లక్షల మొత్తం కేటాయించ బడింది.

చేనేత పరిశ్రమ

చేనేత పారిశ్రామిక సంఘాలకు వాటా మూలధనం, నిర్వహణ మూలధనంక్రింద ఋణాలు

చేనేత పారిశ్రామిక సంఘాలలో వాటాలు తీసికొని, వాటిలో సభ్యులు చేరటానికి వీలుగా నేతపని వారికి ఈ పథకంక్రింద ఋణాలు ఇవ్వబడతాయి. ఈ సంవత్సరపు తెలంగాణా ప్రణాళికలో ఈ పథకం క్రింద రు. 0.87 లక్ష కేటాయించబడింది. ఇందులో రు. 0.08 లక్ష వాటా మూలధనంగా ఋణాలు రూపంలో పంపకానికిగాను ఈ జిల్లాకు కేటాయించబడింది. ఈ జిల్లాలో ఈ సంవత్సరంలో దాదాపు 400 క్రొత్త మగ్గాలు సహకార వ్యవస్థలోకి తీసుకు రాబడతాయని ఆశించబడుతున్నది.

కేంద్ర సంఘంయొక్క మార్కెటింగు వ్యవస్థ విస్తరణ

నేత బట్టలను విరివిగా విక్రయించేటందుకు హైదరాబాదు చేనేత కార్మిక కేంద్ర సహకార సంఘంవారు, ప్రాథమిక చేనేత కార్మిక సంఘాలవారు జిల్లాల్లో అమ్మకం డిపోలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి డిపోకు రు. 1,500 లు విలువ చేసే కుర్చీలు, బల్లలు మొదలయిన సామాను సరఫరా చేయబడుతున్నది. రెండవ ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాల్లో 53 డిపోలు తెరువబడినాయి. వర్తమాన సంవత్సరంలో ఇంకా 12 డిపోలు తెరవడానికి, చేనేత బట్టలను గురించి తీవ్ర ప్రచారం జరిపించడానికి ప్రతిపాదింప బడింది. ఇందుకుగాను ప్రణాళికలో రు. 1.54 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.10 లక్ష మొత్తం ఈ జిల్లాలో రెండు డిపోలను తెరవటానికి ప్రత్యేకించబడింది.

సాంకేతిక అభివృద్ధి, మేలురకం పరికరాలు

చేనేత పరిశ్రమలో సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఈ పథకం క్రింద చేనేత కార్మికులకు మేలురకం పరికరాలు సరఫరా చేయబడతాయి. ఇందుకుగాను ఈ సంవత్సరంలో రు. 1.91 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0.20 లక్ష ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది. ఈ మొత్తంతో 37 ప్రామాణికమైన రీడ్లు, 33 స్లేలు సరఫరా చేయబడతాయి.

ముదరా

చేనేతగుడ్డ అమ్మకాన్ని ప్రోత్సహించడం ద్వారా దాని ఉత్పత్తిని అధికం చేసే ఉద్దేశంతో చేనేతగుడ్డ అమ్మకంపై ముదరా ఇవ్వబడుతున్నది. సాధారణంగా రూపాయకు ఆరు నయాపైసల చొప్పున ముదరా ఇవ్వబడుతుంది. అయితే సంఘాల్లో సరకు నిలవఉండి పోయినపుడు మాత్రం దాన్ని అమ్మివేయటంకోసం అప్పుడప్పుడు అదనపు ముదరాకూడ ఇవ్వటానికి అనుమతించ బడుతున్నది. ఈ పథకం క్రింద ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 35.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 1.30 లక్షల మొత్తం ఈ జిల్లాలో ముదరా ఇవ్వటంకోసం ప్రత్యేకించబడింది.

నేత పని వారికి గృహ వసతి

తెలంగాణాలోని నేత పనివారికి గృహవసతి సౌకర్యాలను అభివృద్ధిచేసే నిమిత్తం 1959—60 ప్రణాళికలో రు. 2.11 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.47 లక్ష మొత్తం నల్లగొండ జిల్లాకు కేటాయించబడింది. ఈ డబ్బుతో 100 ఇళ్లు పోచంపల్లిలో నిర్మించబడతాయి.

రోడ్లు

బకాయి పనులు

తెలంగాణాలో ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలంలో పూర్తి చేయబడకుండా మిగిలిన బకాయి రోడ్డు పనులను కొనసాగించే నిమిత్తం 1959-60లో

రు. 3.09 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.259 లక్ష మొత్తం క్రింది పనుల నిమిత్తం ఈ జిల్లాకు కేటాయించబడింది.

వరుస సంఖ్య	పథకం పేరు	1959_60లో చేయబడిన కేటాయింపు (రూపాయలు లక్షలలో)
1.	హైదరాబాదు - మచలీపట్టణం రోడ్డు మైలు 19/5 నుండి పోచంపల్లికి రోడ్డు నిర్మించటం.	0.259

క్రొత్త రోడ్డు పనులు

తెలంగాణా ప్రాంతంలో క్రొత్త రోడ్డు పనుల నిర్వహణ నిమిత్తం 1959-60 సంవత్సరానికి ఈ పథకం క్రింద రు. 37.69 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 2.10 లక్ష ఈ జిల్లాకు క్రింది పనుల నిమిత్తం ప్రత్యేకించబడింది.

వరుస సంఖ్య	పథకం పేరు	1959_60లో చేయబడిన కేటాయింపు. (రూపాయలు లక్షలలో)
1.	హైదరాబాదు—మల్లేపల్లి రోడ్డును 18 అడుగులకు వెడల్పు చేసి కంకర వేయుటకు	1.00
2.	దేవరపల్లి – మిర్యాలగూడ రోడ్డును మల్లేపల్లి నుండి పెద్దూరు వరకు 18 అడుగులకు వెడల్పుచేసి కంకర వేయుటకు	1.00
3.	వలిగొండ నుండి తిరూరుకు (భాగం) రోడ్డు నిర్మించటం	0.10

దుమ్ము రేగని రోడ్ల నిర్మాణం

తెలంగాణా ప్రాంతంలో దుమ్ము రేగని రోడ్డు పనుల నిర్వహణ నిమిత్తం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 20.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు, 2.50 లక్షల మొత్తం క్రింది పనుల నిమిత్తం ఈ జిల్లాకు ప్రత్యేకించ బడింది.

వరుస సంఖ్య	ప ని వి వ ర ణ	1959-60 లో కేటాయింపు (రూపాయలు లక్షలలో)
1.	హైదరాబాదు—మెట్పల్లి రోడ్డు (భాగం)	1.00
2.	దేవరకొండ-మిర్యాలగూడరోడ్డు-అంటే మల్లేపల్లి నుండి పెద్దూర వరకు	1.00
3.	సూర్యాపేట - ఖమ్మంరోడ్డు మై. 82/2 నుండి 100/ వరకు	0.50

వి ద్య

ప్రాథమిక విద్య

ఈ జిల్లాలో ప్రాథమిక విద్య పద్దు క్రింద రు. 7.26 లక్షల మొత్తం క్రింది పథకముల నిమిత్తం ఖర్చు పెట్టబడుతుంది.

వరుస సంఖ్య	ప థ క ం పే రు	కేటాయించబడిన మొత్తం (లక్షల రూపాయల్లో)
1.	ఈ క్రింద తెలుపబడిన సంవత్సరాలలో ప్రారంభించబడిన ప్రాథమిక పాఠశాలల కొరకు, నియమించబడిన అదనపు ఉపాధ్యాయుల కొరకు.	

(ఏ)	1956_57 లో	36	పాఠశాలలు,	0.38
(బి)	1957_58 లో	36	పాఠశాలలు,	0.60
(సి)	1958_59 లో	48	పాఠశాలలు,	0.30

2. ఈ క్రింది సంవత్సరాలలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలుగా మార్చబడిన వాలంటరీ ఎయిడెడ్ పాఠశాలలు.

(ఏ)	1956_57 లో	15	పాఠశాలలు,	0.05
(బి)	1957_58 లో	49	పాఠశాలలు,	0.14
(సి)	1958_59 లో	7	పాఠశాలలు,	0.02

3. ఈ క్రింది సంవత్సరాలలో జూనియరు బేసిక్ పాఠశాలలుగా మార్చబడిన ప్రాథమిక పాఠశాలలు.

(ఏ)	1956_57 లో	14	పాఠశాలలు.	0,02
(బి)	1957_58 లో	14	పాఠశాలలు.	0.04
(సి)	1958_59 లో	14	పాఠశాలలు.	0.03

4. ప్రాథమిక పాఠశాలలకు కుర్చీలు, బల్లలు మొదలగు కొయ్య సామాన్లు, పరికరాలు — 0.02

5. ప్రభుత్వ బేసిక్ శిక్షణ పాఠశాలలు, హాస్టళ్లకు భవనాలు — 0.80

6. ఈ క్రింది సంవత్సరాలలో ప్రారంభించ బడిన ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు, నియమించ బడిన అదనపు ఉపాధ్యాయుల కొరకు.

(ఏ) 1956_57 లో 8 విభాగాలు.		0.07
(బి) 1957_58 లో 18 విభాగాలు.		0.16
(సి) 1958_59 లో 1 పాఠశాల.		0.30
7.	ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలలో ఉపాధ్యాయుల జీతాల పెంపుదలకు.	0.84
8.	1957_58 లో డిప్యూటీ ఇనస్పెక్టర్ల కార్యాలయాల్లో నియమించ బడిన అదనపు సిబ్బందికి (11 మంది గుమాస్తాలు). ఒక డిప్యూటి ఇనస్పెక్టరుకు	0.09
9.	నియమించబడిన డిప్యూటి ఇనస్పెక్టర్లకు,	
	(ఏ) 1957__58 (ఒక డిప్యూటి ఇనస్పెక్టరు).	0 04
	(బి) 1958__59 (4 గురు డిప్యూటి ఇనస్పెక్టర్లు	0.12
10.	జిల్లా విద్యాశాఖాధికారికి పర్సనల్ అసిస్టెంటు (1958__59 లో నియమించ బడిన ఒకరికి).	0 02
11.	జిల్లా విద్యాశాఖాధికారి జీపు నిర్వహణకు, డ్రైయివరుకు.	0.05

క్రొత్త పథకాలు

12.	విద్యార్హతలు ఉన్న నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించుటకు సంబంధించిన పథకం.	1.05
13.	ఉపాధ్యాయుల శిక్షణ కోర్సుకు పంప బడిన ఉపాధ్యాయుల స్థానంలో ఇతరులను నియమించుటకు	0.55

14.	12 ప్రాథమిక పాఠశాలలను జూనియరు బేసిక్ పాఠశాలలుగా మార్చుటకు.	0.05
15.	ప్రాథమిక పాఠశాలలలో అదనంగా ఉపాధ్యాయులను నియమించుటకు.	0.09
16.	ప్రాథమిక పాఠశాలలకు కుర్చీలు, బల్లలు మొదలగు కొయ్య సామానులకు.	0.01
17.	తాలూకా కేంద్రాలలో ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలను మాధ్యమిక పాఠశాలల స్థాయికి పెంచుటకు	0,03
18.	ప్రయివేటు యాజమాన్యంలో నడుప బడుతున్న లోయర్ సెకండరీ పాఠశాలలను స్వాధీన పరుచుకొనడానికి, అదనంగా లోయరు సెకండరీ తరగతులను ప్రారంభించ టానికి	0.2
19.	క్రొత్తగా ఒక ప్రభుత్వ బేసిక్ శిక్షణ పాఠశాలను ఏర్పాటు చేయుటకు.	0.28
20.	ఒక సెకండరీ గ్రేడు, రెండు ఎలిమెంటరీ గ్రేడు శిక్షణ విభాగాలను ప్రారంభించుటకు.	0.70
21.	పట్టభద్రులయిన ఉపాధ్యాయులకు బేసిక్ విధానాలలో తిరిగి శిక్షణ ఇచ్చుటకు.	0.01
22.	డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ల కార్యాలయాల్లో అటెండర్లను నియమించుటకు.	0.13
	మొత్తం	7.26

సెకండరీ విద్య

ఈ జిల్లాలో సెకండరీ విద్యాభివృద్ధి కోసం రు. 1.27 లక్షల మొత్తం కేటాయించ బడింది. అది క్రింది విధంగా వినియోగించ బడుతుంది.

వరుస సంఖ్య	పథకం పేరు	కేటాయించబడిన మొత్తం (రూపాయలు లక్షల్లో)
	కొనసాగింపు పథకాలు	
1.	ఈ క్రింది సంవత్సరాలలో ప్రారంభించ బడిన ఎయిడెడ్ సెకండరీ పాఠశాలలకు, అదనపు తరగతులకు గ్రాంట్లు.	
	(ఎ) 1956—57 లో ప్రారంభించ బడిన వాటికి, (బి) 1957—58 లో ప్రారంభించ బడిన వాటికి,	0.15
	(సి) 1958—59 లో ప్రారంభించ బడిన వాటికి	0.03
2.	ఈ క్రింది సంవత్సరాలలో ప్రారంభించ బడిన ప్రభుత్వ సెకండరీ పాఠశాలలు, అదనపు తరగతులకు.	
	(ఏ) 1957—58 లో	0.05
	(బి) 1958—59 లో	0.05
3.	బహుళార్థ సాధక పాఠశాలలలో కొన్ని కోర్సులను పునరుద్ధరించటానికి, జీతాలను సవరించటానికి.	0.01
4.	ప్రభుత్వ బహుళార్థ సాధక పాఠశాలలకు భవనాలు.	0.11
5.	సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల జీతాలను పెంచటానికి,	0.25

6.	హిందీ ప్రచారం (హిందీ ఉపాధ్యాయులను నియమించుటకు)	0.08

క్రొత్త పథకాలు

7.	ప్రయివేటు ప్రాతిపదికపై నిర్వహించ బడుతున్న సెకండరీ పాఠశాలలను స్వాధీన పరచుకొనటానికి, అదనపుతరగతులు ఏర్పాటుచేయటానికి,	0.30
8.	బహూళార్థ సాధక ఉన్నతపాఠశాలలకు అదనపు సిబ్బంది నియామకం. (రెండు పాఠశాలలు)	0 13
9.	ఎయిడెడ్ సెకండరీ పాఠశాలలకు పరికరాల క్రింద గ్రాంట్లు.	0.10
10.	బహూళార్థ సాధక పాఠశాలలు, హైయ్యరు సెకండరీ పాఠశాలలలో ఫిజికల్ డైరెక్టర్లు (వ్యాయామ శిక్షకుల) నియామకం. (ఒకరు),	0.01
	మొత్తం.	1.27

యూనివర్సిటీ విద్య

తెలంగాణా ప్రాంతంలో యూనివర్శిటీ(విశ్వవిద్యాలయ)విద్యాభివృద్ధికిగాను ప్రణాళిక యొక్క మొదటి మూడు సంవత్సరాల కాలంలో రు. 28.62 లక్షల మొత్తం ఖర్చు పెట్టబడింది. ఈ సంవత్సరపు తెలంగాణా ప్రణాళికలో రు. 7.27 లక్షల మొత్తం ప్రత్యేకించ బడింది. ఇందులో రు. 0.80 లక్ష మొత్తం ఈ జిల్లాలో నాగార్జున కళాశాల అభివృద్ధి నిమిత్తం ఖర్చు పెట్టబడుతుంది.

ఇతర పథకాలు.

ఈ జిల్లాలో రు. 0.87 లక్ష మొత్తం క్రింద చూపబడిన విధంగా ఖర్చు పెట్టడానికి ప్రతిపాదింప బడింది.

కొనసాగింపు పథకాలు

1.	ఎన్. సి. సి., ఏ. సి. సి. ల విస్తృతికి.	0.30
2.	స్కౌటింగు మరియు గర్ల్ గైడింగుకు.	0.02
3.	పురావస్తు పరిశోధక శాఖ పథకానికి.	0.30
4.	రియాయితి స్కాలరు షిప్పులకు.	0.10

క్రొత్త పథకాలు

5.	ఒక జిల్లా గ్రంథాలయము, 3 బ్రాంచి గ్రంథాలయాల ఏర్పాటుకు.	0.11
6.	రియాయితీ స్కాలరు షిప్పులకు.	0.02
7.	హిందీ విద్యాలయాలకు గ్రాంట్లు.	0.01
8.	యువక సంక్షేమ కార్యక్రమాలకు.	0.01
	మొత్తం	0.87

వైద్యం

జిల్లా ఆసుపత్రుల స్థాయిని పెంచటం

ఈ సంవత్సరంలో ఈ పథకం కోసం చేయబడిన మొత్తం రు. 6.50 లక్షలలో రు. 0.70 లక్ష మొత్తం, నల్లగొండ జిల్లా ఆసుపత్రి స్థాయిని పెంచటం కోసం ఈ జిల్లాలో వినియోగించ బడుతుంది.

తాలూకా ఆసుపత్రుల స్థాయిని పెంచటం

తెలంగాణా ప్రాంతంలోని తాలూకా ఆసుపత్రుల స్థాయిని పెంచటం కోసం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 1.50 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0.10 లక్ష మొత్తం యీ జిల్లాలోని కొన్ని తాలూకా ఆసుపత్రిలలో సమకూర్చిన అదనపు పడకలను, సిబ్బందిని నిర్వహించటానికి మరికొన్ని ఆసుపత్రిలను అభివృద్ధి చేయటానికిగాను వినియోగించ బడుతుంది.

కుటుంబ నియంత్రణ కేంద్రాలు

దేశంలో జనాభా త్వరిత గతిని పెరిగిపోతూ, దేశంయొక్క పరిమిత సాధన సంపత్తి మీద అధిక ఒత్తిడిని కలుగచేస్తున్నది. ఈ విషయాల దృష్ట్యా దేశంలో కుటుంబ నియంత్రిణకు, జనాభా పెరుగుదలను అరికట్టే విషయాలకు ప్రాధాన్యం ఏర్పడింది. 1957–59ల లో ఆంధ్రలో 13, తెలంగాణాలో 7-మొత్తం 20 కుటుంబ నియంత్రిణ కేంద్రాలు ఏర్పాటు చేయబడినాయి. ఈ సంవత్సరంలో ఇంకా 10 కేంద్రాలను ఆంధ్రలోను, 5 కేంద్రాలను తెలంగాణా లోను-మొత్తం 15 కేంద్రాలను ఏర్పాటు చేయటానికి, ఇంతకు ముందు ఏర్పాటు చేసిన వాటిని నిర్వహించటానికి ప్రతిపాదింప బడింది. ఇందుకుగాను 1959-60 ప్రణాళికలో రు. 0.66 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.01 లక్ష ఈ జిల్లాలో ఈ సంవత్సరంలో నల్లగొండలో ఒక కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేయటం కోసం వినియోగించ బడుతుంది.

సబ్సిడీ ఈయబడు ఆసుపత్రిలు

1958–59 లో సబ్సిడీ పద్ధతిపై 37 గ్రామీణ వైద్యశాలలు ప్రారంభించ బడినాయి. అవి ఈ సంవత్సరం కొనసాగించబడతాయి. అంతేకాక ఈ సంవత్సరంలో మరో 30 క్రొత్త కేంద్రాలను స్థాపించటానికి ప్రతిపాదింపబడింది. ఇందుకుగాను 1959-60 ప్రణాళికలో రు. 0.50 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.05 లక్ష మొత్తం ఈ జిల్లాలోని వైద్యశాలలకు అయ్యే ఖర్చు నిమిత్తం ప్రత్యేకించ బడింది.

క్షయవ్యాధి నివారణోద్యమం

ఈ పథకం క్రింద రు. 6.90 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 4.00 లక్షలు తెలంగాణా ప్రాణాళికలోను, రు. 2.90 లక్షలు ఆంధ్రప్రణాళిక లోను కేటాయించబడినాయి. పై కేటాయింపులో నుండి రు 0 10 లక్ష మొత్తం నల్లగొండ జిల్లా ఆసుపత్రిలో 1958 59 సంను ప్రారంభించ బడిన క్షయ వ్యాధి చికిత్సా కేంద్రాన్ని కొనసాగించుటకుగాను వినియోగించబడుతుంది,

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

ఈ పథకం క్రింద. గ్రామీణ ప్రజల అవసరాలను అదుకొనటం కోసం బ్లాకు ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయి. ఈ పథకం కోసం వర్తమాన సంవత్సరపు ప్రణాళికలో రు. 10.00 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 1.00 లక్ష మొత్తం ఈ జిల్లాకు కేటాయించబడింది. ఈ మొత్తంతో ఈ జిల్లాలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయ బడుతాయి. గతంలో స్థాపించ బడిన కేంద్రాలు కొనసాగించ బడతాయి.

ప్రజారోగ్యం

నేషనలు మలేరియాకంట్రోలు కార్యక్రమం

మలేరియా నివారణ కార్యక్రమంగా ఈ పథకం 1-4-1958 నుండి మార్చ బడింది. ఈ పథకం క్రింద అన్ని జిల్లాలలోను తీవ్రంగా డి.డి.టి. మొదలైన మందులు చల్లటం జరుగుతున్నది. ఈ సంవత్సరంలో 8½ హైపో-ఎండమిక్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి, రెండు ప్రాంతీయ ప్రజారోగ్య అసిస్టెంటు డైరెక్టర్ల కార్యాలయాలను స్థాపించటానికి, ప్రస్తుతమున్న 3 మలేరియా నివారణ యూనిట్లను కొనసాగించటానికి ప్రతిపాదించ బడింది. ఇందుకుగాను తెలంగాణా ప్రాంతపు ప్రణాళికలో రు. 12.30 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0.95 లక్ష మొత్తం 2 హైపో ఎండమిక్ యూనిట్లను స్థాపించటానికి యీ జిల్లాకు ప్రత్యేకించబడింది.

గ్రామాలకు మందుల పెట్టెల సరఫరా

ఈ పథకం క్రింద జిల్లాకు 12 చొప్పున 108 మందుల పెట్టెలు తెలంగాణా ప్రాంతంలో 1957–58, 1958–59 సంవత్సరాలలో సరఫరా చేయబడినాయి. ఈ 108 మందుల పెట్టెలకు మందులు సరఫరా చేయటానికి, ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలంలో సరఫరా చేయబడిన 797 పెట్టెలకు కూడ మందులను సరఫరా చేయటానికి గాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.91 లక్ష కేటాయించబడింది. ఈ జిల్లాకు 1957–59 లలో సరఫరా చేయబడిన 12 పెట్టెలకు, ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలంలో సరఫరా చేయబడిన 90 పెట్టెలకు మందులు సరఫరా చేయటానికిగాను పై మొత్తంలో రు 0.10261 లక్ష ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది.

వెనుకబడిన ప్రాంతాలకు ప్రసూతి, శిశు ఆరోగ్య కేంద్రాలు

తెలంగాణా ప్రాంతాలలోని వెనుకబడిన ప్రాంతాలకు చెందిన గ్రామీణ ప్రజలకు ప్రసూతి శిశు ఆరోగ్య సౌకర్యాలను కలిగించటానికిగాను 1957–58లో రెండు ప్రసూతి, శిశు ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయబడినాయి. ఈ పథకం కొనసాగించటానికి క్రొత్త ఢిల్లీలోని కార్యాచరణ వర్గంవారు సమ్మతించనందున 1958–59 ప్రణాళికలో ఈ పథకం కోసం ధనం కేటాయించ బడలేదు. అయినా ప్రస్తుతమున్న రెండు కేంద్రాలను కొనసాగించటానికి, క్రొత్తగా మరో 6 కేంద్రాలను స్థాపించటానికిగాను 1959–60 ప్రణాళికలో రు 1.42 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.36 లక్ష మొత్తం ప్రస్తుతం ఈ జిల్లాలో రెండు క్రొత్త కేంద్రాల్ని ఏర్పాటుచేయటానికి వినియోగించబడుతుంది.

విద్యార్థి ఆరోగ్య కేంద్రాలు

రెండు విద్యార్థి ఆరోగ్య కేంద్రాలను స్థాపించటానికి, యింతేకాక ప్రస్తుతమున్న నాలుగు కేంద్రాలను కొనసాగించటానికి గాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 3.00 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0.30

లక్ష మొత్తం యీ జిల్లాలో ప్రస్తుతమున్న కేంద్రాన్ని కొనసాగించటం కోసం వినియోగించ బడుతుంది.

కుటుంబ సంక్షేమ కేంద్రాలు

1959_60 లో తెలంగాణా ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాల్లో 42 కుటుంబ సంక్షేమ కేంద్రాలు ఏర్పాటు చేయటానికి (ఇందులో 30 కేంద్రాలు వెనుకటి సంవత్సరాలలో మంజూరు చేయబడినవి, 12 క్రొత్తగా ఏర్పాటు చేయ బడినవి.), హైదరాబాదులోని సంక్షేమకేంద్రాన్ని కొనసాగించటానికి ప్రతిపాదించ బడింది ఇందుకుగాను ప్రణాళికలో రు. 0 99 లక్ష మొత్తం కేటాయించబడింది. ఈ జిల్లాలో 5 సంక్షేమ కేంద్రాలు రు. 0 0833 లక్ష వ్యయంతో ఏర్పాటు చేయ బడతాయి. (ఇందులో నాలిగింటికి యింతకుముందు సంవత్సరాల్లోనే మంజూరు యివ్వబడింది ఒకటి క్రొత్తది)

ఆరోగ్య విద్యా ప్రచార పథకం

1959_60 సం. లో ఈ పథకం క్రింద రు. 1.72 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0 17 లక్ష 1957_58 లో జిల్లాలకు కేటాయించ బడిన 6 ఎపిడమిక్ జీపుల నిర్వహణను కొనసాగించటానికి, రు 0.83 లక్ష హైదరాబాదులోని హెల్త్ మ్యూజియంలో ఒక విభాగం యొక్క నిర్మాణం మొదలు పెట్టటానికి, రు. 0 72 లక్ష 16 మిల్లీ మీటర్ల సౌండు ప్రొజెక్టర్లు కలిగి ఉండే రెండు ప్రచార వ్యానులను కొనడానికిగాను వినియోగించబడుతుంది. ఇందులో రు. 0.02834 లక్ష మొత్తం ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది. ప్రస్తుతం యీ జిల్లాలో పనిచేస్తున్న ఎపిడమిక్ జీపు కొనసాగింపుకు పైడబ్బు వినియోగించ బడుతుంది.

50 మంది హెల్త్ అసిస్టెంట్లను నియమించటం

తెలంగాణా జిల్లాలలో టీకాలు వేసే కార్యక్రమానికిగాను నియమించబడిన హెల్త్ అసిస్టెంట్ల సంఖ్య చాలినంతగాలేదు. ఇందువల్ల ఈ సంవత్సరంలో

అదనంగా 50 మంది హెల్త్ అసిస్టెంట్లను నియమించటానికి ప్రతిపాదించ బడింది. ఇందుకుగాను ఈ సంవత్సరంలో రు. 0.82 లక్ష కేటాయించ బడింది. ఇందులో 5 మంది హెల్త్ అసిస్టెంట్లు ఈ జిల్లాలో నియమించ బడ తారు. ఇందుకు రు. 0.082 లక్ష వ్యయ మవుతుంది.

లీవ్ రిజర్వు హెల్త్ ఇనస్పెక్టరు పదవులను ఏర్పాటు చేయటం

ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో 79 మంది రిజర్వు హెల్త్ ఇనస్పెక్టర్లు పని చేస్తుండగా తెలంగాణాలో 25 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అంటువ్యాధులు ప్రబలినప్పుడు, ప్రస్తుతం పనిచేస్తున్నవారు సెలవుమీద పోయినప్పుడు పని చేసేటందుకు ఈ సిబ్బంది తగినంతగా లేదు. ఈ కారణంగా 1959-60 లో తెలంగాణా ప్రాంతంలో ఇంకా 50 లీవు రిజర్వు హెల్త్ ఇనస్పెక్టర్ల పదవులను ఏర్పాటుచేయటానికి ప్రతిపాదింప బడింది. ఇందుకుగాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 1.08 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.108 లక్ష మొత్తం జిల్లాకు కేటాయించబడింది. ఈ మొత్తంతో 5 హెల్త్ ఇనస్పెక్టర్ల పదవులు ఏర్పాటు చేయబడతాయి.

గృహ నిర్మాణం

తక్కువ ఆదాయంగల వర్గాల వారికి గృహనిర్మాణం

ప్రభుత్వ రంగం

దేశంలో నివాస గృహాల కొరతను తీర్చే ఉద్దేశంతో భారత ప్రభుత్వం వారు తక్కువ ఆదాయం గల వర్గాలవారికి గృహాలను నిర్మించే ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం క్రింద నూటికి 80 వంతుల ఖర్చు ఋణం రూపంలో కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా మిగత 20 వంతుల ఖర్చు రాజ్య ప్రభుత్వం వారు భరిస్తారు. హైదరాబాదు సిటీ ఇంప్రూవ్‌మెంటుబోర్డు, సికిందరాబాదు టౌను ఇంప్రూవ్‌మెంటు ట్రస్టులు, ఇతర జిల్లా మునిసిపాలిటీలు 287 ఇళ్ళను నిర్మించేటందుకుగాను ఈ సంవత్సరానికి రు. 20.95 లక్షల మొత్తం కేటాయించ

బడింది. జిల్లాల వారిగా కేటాయించ వలసిన డబ్బు విషయమై ఇంకా తుది నిర్ణయం తీసికోబడలేదు.

మునిసిపలు రంగం

ఈ పథకం క్రింద తక్కువ ఆదాయం గల వర్గాల వారికి ఇళ్లు నిర్మించటం కోసం మునిసిపాలిటీలకు ఋణాలు ఇవ్వబడతాయి. 170 ఇళ్ళ నిర్మాణం కోసం 1959-60 ప్రణాళికలో రు. 4.10 లక్షల మొత్తం కేటాయించబడింది. పై మొత్తం క్రింద చూపిన విధంగా ఋణాలుగా ఇవ్వబడుతుంది.

	రూపాయలు లక్షలలో
మునిసిపాలిటీలు	2.00
హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను.	1.00
సికిందరాబాదు మునిసిపలు కార్పొరేషను.	1.00
మొత్తం.	4.00

సహకార రంగం

ఈ పథకం క్రింద తెలంగాణా ప్రాంతంలోని సహకార గృహ నిర్మాణ సంఘాల సభ్యులకు, అందును ముఖ్యంగా హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాల్లోని సభ్యులకు క్రొత్త ఇళ్ళను కట్టుకొనేటందుకుగాను దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వబడతాయి. ఈ సంవత్సరంలో 340 గృహాల నిర్మాణం నిమిత్తం ఋణాలు ఇచ్చేటందుకుగాను రు. 20.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.48 లక్ష మొత్తం ఈ జిల్లాలో 8 ఇళ్ళ నిర్మాణం నిమిత్తం ప్రత్యేకించ బడింది.

కార్మికులు—కార్మిక సంక్షేమం

ఉద్యోగ సమాచార సేకరణ

ఈ పథకం యొక్క లక్ష్యాలేవంటే :—

(1) ఏ తరగతి వారు తక్కువగా ఉన్నారో సరిగా నిర్ణయించేటందుకు వీలుగా ఎంప్లాయిమెంటు ఆఫీసర్లకు యింకా ఎక్కువ వివరాలను అందచేయటం

(2) ఉద్యోగాల్లో చేరగోరేటటువంటి విద్యాభ్యాసం పూర్తిచేసిన యువకులకు, ఇతరులకు ఉద్యోగాలను గురించి, ఉద్యోగావకాశాలను గురించి సలహాలు ఇవ్వటానికి సమాచారం అందచేయటం.

(3) ఏదేని ఉద్యోగ సాధక కేంద్ర ప్రాంతంలో కాని లేక ఉద్యోగ అవకాశాలను నిర్ణయించటానికి నిర్ణయింపబడిన ఏదేని ప్రత్యేక ప్రాంతంలో కాని ఉద్యోగాలకు సంబంధించి వచ్చేమార్పులను తెలిసికొనడానికి ఒక విధానాన్ని రూపొందించటం.

(4) ప్రతి పరిశ్రమలోను, వృత్తిలోను సంభవించే ఉద్యోగ, నిరుద్యోగ విషయాలను గురించి ముందుగానే సూచించటం.

హైదరాబాదు, వరంగల్లు, విశాఖపట్టణం, విజయవాడ, కర్నూలులలోని ప్రధాన ఉద్యోగ సాధక కేంద్రాలలో ఈ పథకం 1957-58 లో అమలు జరుపబడింది. వీటికి సంబంధించిన కేంద్ర యూనిట్టు హైదరాబాదులోని జాతీయ ఉద్యోగ సేవా కేంద్రం డైరెక్టరేటులో ఏర్పాటుచేయబడింది. కాకినాడ, గుంటూరు, నిజామాబాదులలోని జిల్లా ఉద్యోగ సాధక కేంద్రాలకు ఈ పథకం 1958-59 లో విస్తరింప చేయటం జరిగింది. విశాఖపట్టణం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, వరంగల్లులలో ప్రయివేటు రంగాన్ని గురించి 1959-60 లో పరిశీలించేటందుకు ప్రతిపాదింపబడింది. ఇందుకు గాను జాతీయ ఉద్యోగ సేవా కేంద్రం డైరెక్టరేటులో ఉన్న కేంద్ర యూనిట్టు ఒక సీనియరు ఆఫీసరు పర్యవేక్షణలోకి తీసుకరాబడి పటిష్టం చేయబడుతుంది. పైన పేర్కొన్న సాధక కేంద్రాలలో కూడ అదనపు సిబ్బంది నియమించ బడుతుంది. మిగత సాధక

కేంద్రాలు ప్రతిదానిలో కూడ ఒక గుమస్తాను నియమింపటం ద్వారా వాటిని పటిష్ఠం చేయటానికి ప్రతిపాదింపబడింది. పథకాన్ని అమలు పరచుటకు గాను అయ్యే ఖర్చులో రాజ్య ప్రభుత్వం వాటాక్రింద 1959-60 ప్రణాళికలో రు 0 31 లక్ష మొత్తం కేటాయించబడింది. కేంద్ర ప్రభుత్వం కూడ రు. 0.47 లక్ష మొత్తం భరిస్తుంది. కేటాయించబడిన మొత్తం రు. 0.78 లక్షలో రు 0 025* లక్ష మొత్తం ఈ జిల్లాకు సంబంధించిన కార్యక్రమమునకు గాను, వినియోగించ బడుతుంది.

జిల్లా ఉద్యోగ సాధక కేంద్రాల ఏర్పాటు

రెండవ ప్రణాళికాంతం నాటికి రాజ్యం అంతటా ఉద్యోగ సాధక కేంద్రాల సౌకర్యం కలుగచేసే ఉద్దేశంతో ప్రతిజిల్లాలోను ఒక ఉద్యోగ సాధక కేంద్రాన్ని ఏర్పాటు చేసేటందుకు ప్రతిపాదింపబడింది. 1957-58, 1958-59 సంవత్సరాల కాలంలో నల్లగొండ, నిజామాబాదు, అదిలాబాదు, ఖమ్మం, కరీంనగరు జిల్లాలలో 5 ఉద్యోగ సాధక కేంద్రాలు ఏర్పాటు చేయబడినాయి. ఈ సంవత్సరంలో యీ 5 కేంద్రాలు కొనసాగించబడతాయి. ఇందుకుగాను ప్రణాళికలో రాజ్య ప్రభుత్వ వాటాక్రింద రు. 0.20 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇంతే కాక కేంద్ర ప్రభుత్వ వాటా క్రింద రు. 0.28 లక్ష కేటాయించబడింది. ఇందులో రు. 0.095 లక్ష మొత్తం నల్లగొండలోని ఉద్యోగ సాధక కేంద్రాన్ని కొన సాగించుటకుగాను ప్రత్యేకించబడింది.

కార్మిక శాఖవిస్తరణ

రెండవ ప్రణాళికా కాలంలో ఎక్కువయి పోయిన కార్యకలాపాల దృష్ట్యా కార్మిక శాఖలో అదనపుసిబ్బందిని నియమించటం అవసరమయింది. 1957-58లో 10 మంది అసిస్టెంటు లేబరు ఇనస్పెక్టర్లు, ఒక సంక్షేమ కేంద్రాల సూపరింటెండెంటు ఇతర సిబ్బంది నియమించబడినారు. 1958-59 లో మంజూరు చేయబడిన నాల్గు అసిస్టెంటు లేబరు ఇనస్పెక్టరు పదవులకు గాను రెండు పదవులు మాత్రం

*నాగార్జునసాగరు ప్రాజెక్టు ప్రాంతంలో ఉండే ఉద్యోగ సాధక కేంద్రంలో ఖర్చుపెట్టవలసిన రు. 0.012 లక్ష మొత్తం కూడ యిందులో చేరిఉంది.

భర్తీ చేయబడినాయి. 1959-60 లో పై సిబ్బంది కొనసాగించబడుతుంది. అంతే కాక 10 మంది అసిస్టెంటు లేబరు ఇనస్పెక్టర్లను. అవసరమైన ఇతర సిబ్బందిని నియమించటం జరుగుతుంది. ఒక జీపు. స్టేషను వాగనును కొని డ్రైవరును నియమించటానికి కూడ ప్రతిపాదింప బడింది. ఇందుకుగాను 1959-60 ప్రణాళికలో రు 1.64 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో కొంత మొత్తం ఈ జిల్లాలోని ఇద్దరు లేబరు ఇనస్పెక్టర్లను వారి సిబ్బందిని కొనసాగించటానికి గాను వినియోగించ బడుతుంది.

వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డు కులాల సంక్షేమం

షెడ్యూల్డు కులాలు

మంచినీటి బావులు

హరిజనులు నివసించే వాడలలో మంచినీటి సదుపాయాలు చాలా అరుదుగా ఉంటాయి. ఇందువల్ల ఈ జిల్లాలో 28 క్రొత్త బావులను త్రవ్వటానికిగాను రు. 0.222 లక్ష, 35 పాతబావులను మరమ్మతు చేయటానికిగాను రు. 0.07 లక్ష కేటాయించబడినాయి.

గృహ నిర్మాణం

ఆర్థికంగాను, సాంఘికంగాను హరిజనులు వెనుకబడి ఉన్న కారణంగా వారు ఇళ్ళను స్వంతంగా కట్టుకొనే స్థితిలో లేరు. వారు ఇళ్ళు కట్టుకునేందుకు ఇంటికి రు 320 చొప్పున సబ్సిడీ ఇవ్వటానికి ప్రతిపాదింపబడింది సాధారణంగా నివేశన స్థలాలు కలిగి ఉండి ఇళ్ళు కట్టదలిచే హరిజనులకే సబ్సిడీలు ఇవ్వబడతాయి. తగిన సందర్భాల్లో నివేశన స్థలాలుకూడ ఉచితంగా ఇవ్వబడతాయి. ఈ జిల్లాలో నివేశన స్థలాలకోసం భూమిని స్వాధీనం చేసికోవటానికిగాను రు. 0 239 లక్ష; 51 ఇళ్ళను కట్టే నిమిత్తం రు. 0.163 లక్ష 1959-60 ప్రణాళికలో కేటాయించబడినాయి.

విద్య

హరిజనులు చదువుకొనేటందుకు సహాయంచేసే నిమిత్తం సాంఘిక సేవకులు, స్వచ్ఛంద సంస్థలచేత కొన్ని ప్రయివేటు హాస్టళ్ళు నిర్వహించబడుతున్నాయి. ఈ సంస్థలను ప్రోత్సాహపరిచేటందుకు వాటికి సబ్సిడీలను ఇవ్వటానికి ప్రతిపాదించబడింది. ఒక్కొక్క బోర్డరుకు విద్యా సంవత్సరానికి రు. 150 లు చొప్పున సబ్సిడీ ఇవ్వబడుతుంది. రు. 1.64 లక్షల మొత్తం వ్యయంతో హరిజనులకు ఇంకా 1093 బోర్డింగు గ్రాంటులను 1959-60 లో ఇవ్వటానికి ప్రతిపాదించబడింది. ఈ జిల్లాలోని హరిజన విద్యార్థులు కూడ ఈ పథకంవల్ల లాభం పొందుతారు.

దుస్తులు, పుస్తకాలు, పలకలు, విద్యావిషయిక పరికరాలు మొదలయినవి అర్హులైన బీద హరిజన విద్యార్థులకు సరఫరా చేయబడతాయి. ఇంతేకాక ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలలో చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి నెలకు రు. 5 లు లేక రు. 7 లు చొప్పున స్కాలరు షిప్పులు కూడ ఇవ్వబడతాయి. ఈ సంవత్సరంలో ఈ జిల్లాలోని 350 మంది విద్యార్థుల ప్రయోజనం నిమిత్తం రు. 0.042 లక్ష మొత్తం కేటాయించబడింది. హరిజనుల కోసం నిర్వహించబడే గ్రంథాలయాలకు కూడ ఈపథకం క్రింద చేయబడిన కేటాయింపులో నుండి ఆర్థిక సహాయం చేయబడుతుంది.

వైద్య సహాయం

క్షయ, కాన్సరు మొదలయినటువంటి ప్రమాద భరితమయిన వ్యాధులతో బాధపడుచున్న హరిజనులు చికిత్సపొందే నిమిత్తం ఆర్థిక సహాయం చేయడానికి ఈపథకం క్రింద ఉద్దేశించబడింది. ఒక్కొక్క రోగికి రు. 100 లు మొదలుకొని రు. 500 లు వరకు ఇట్టి సహాయం చేయబడుతుంది. 250 మంది రోగులకు ఆర్థిక సహాయం చేయటంకోసం 1959-60 సం.లో రు. 0.25 లక్ష కేటాయించబడింది. ఇందులో రు. 0.03 లక్ష ఈజిల్లాకు ప్రత్యేకించబడింది. 30 మంది రోగులకుగాను ఈ డబ్బు వినియోగించబడుతుంది.

కుటీర పరిశ్రమలు

చేతి పనులు చేసుకునే పనివారికి తమ వ్యాపారానికి లేక చేతిపనికి సహాయం చేయటానికి ఈ పథకం ఉద్దేశించబడింది. ఈ పనివారు వ్యక్తిగతంగా గాని సహకార సంఘాల ద్వారాగాని ఈ సహాయాన్ని పొందవచ్చును. పరికరాలను సమకూర్చుకోవడానికి, ముడి సామగ్రికొనుక్కోవటానికి, నిర్వహణ మూలధనం క్రింద ఈ సహాయం ఇవ్వబడుతుంది. 1959–60లో 33 సంఘాలకు రు. 0.33 లక్ష మేరకు సహాయం చేయటానికి ప్రతిపాదింప బడింది. ఇందులో ఈ జిల్లాలోని 4 సంఘాలకు రు. 0.04 లక్ష మేరకు సహాయం చేయబడుతుంది.

ప్రచారం

అస్పృశ్యతను పాటించడం వలన కలిగే హానిని గురించి వివరించేటందుకు, అస్పృశ్యతను నిర్మూలించేటందుకు ప్రచారం చేసే నిమిత్తం గ్రామీణ ప్రాంతాల్లో ఫిల్ములు, స్లయిడులను ప్రదర్శించటానికి, కరపత్రాలు జారీచేయటానికి, అంతర్వర్ణ భోజనాలు ఏర్పాటు చేయటానికి, హరిజన దినోత్సవాలు, మేలాలు, జరపటానికి గాను 1959–60 ప్రణాళికలో రు. 0.17 లక్ష మొత్తం కేటాయించ బడింది. ఈ జిల్లాలో కూడ ప్రచార కార్యక్రమం నిర్వహించబడుతుంది.

స్వచ్ఛంద సంస్థలకు సహాయం (గ్రాంటు-ఇన్-ఎయిడ్)

హరిజన సేవక సంఘం, భారత సేవక సమాజం, ఆది హిందూలీగు మొదలయినటువంటి స్వచ్ఛంద సంస్థలు అస్పృశ్యత నివారణ కోసం మంచి కృషి చేస్తున్నాయి. ఈ సంస్థల ద్వారా మంచి ప్రచారం కొనసాగించే నిమిత్తం వీటికి రు. 0.127 లక్ష దాకా 1959–60 లో ఆర్థిక సహాయం చేయటానికి ప్రతిపాదింప బడింది. ఈ జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలకు కూడ ఈ పథకం క్రింద లాభం చేకూరుతుంది.

లీగల్ ఎయిడ్, గ్రాంటు-ఇన్-ఎయిడ్

న్యాయ విషయాలలో సహాయం చేసేటందుకు లేక వరదలు, అగ్ని తదితర ప్రకృతి భీభత్సాలకు గురి అయిన వ్యక్తులకు సహాయం చేసే నిమిత్తం 1959_60 లో రు. 0.16 లక్ష మొత్తం వినియోగించ బడుతుంది. ఇందులో రు. 0.02 లక్ష మొత్తం ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది. ఇందువల్ల 40 మంది ప్రయోజనం పొందుతారు.

సామాజిక మందిర నిర్మాణం

హరిజనుల సాంఘిక, సాంస్కృతిక జీవనాన్ని మెరుగు పరచే ఉద్దేశంతో ఒక సామాజిక మందిరాన్ని నిర్మించటానికి 1959_60 లో రు. 0.01 లక్ష మొత్తం ఈ జిల్లాకు కేటాయించబడింది.

విముక్తజాతులు

విద్య

విముక్త జాతులకు చెంది ఉన్నత, మాధ్యమిక, ప్రాథమిక పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు వరుసగా రు, 7, రు. 5 ల చొప్పున స్కాలరు షిప్పులు ఇవ్వటానికి ఈ పథకం క్రింద ప్రతిపాదింపబడింది. స్కాలరు షిప్పులు ఇవ్వటానికిగాను రు. 0.305 లక్ష, 4 క్రొత్త పాఠశాలలను ప్రారంభించటానికిగాను రు. 0.02 లక్ష, హాస్టళకు సహాయం చేసే నిమిత్తం రు. 3.306 లక్ష ప్రణాళికలో 1959_60 సంవత్సరానికి గాను కేటాయించ బడినాయి. ఈ జిల్లాకు చెందిన విముక్త జాతుల విద్యార్థులకు కూడ ఈ పథకం క్రింద లాభం చేకూరుతుంది. విముక్త జాతులవారిల హాస్టళ్ళకు కూడ ఈ పథకం క్రింద ప్రయోజనం చేకూరుతుంది.

వ్యవసాయం

బంజారీలను వ్యవసాయంలో స్థిర పరచాలంటే వారికి నాగళ్ళు, ఎద్దులు, విత్తనాలు, పరికరాలు మొదలైనవి సరఫరా చేయటం ద్వారా సహాయం చేయటం

అవసరం. 1959–60 లో ఈ జిల్లాలోని 26 కుటుంబాలకు రు. 0.069 లక్ష వ్యయంతో 19 జతల కాడిఎద్దులను, విత్తనాలను, పరికరాలను సరఫరా చేయటానికి ప్రతిపాదింపబడింది.

కుటీర పరిశ్రమలు

విముక్త జాతులవారు తమ కుటీర పరిశ్రమల్ని అభివృద్ధి పరచుకోనేటందుకు రెండవ ప్రణాళిక యొక్క మొదటి మూడు సంవత్సరాలలో ఈ పథకం క్రింద 14 సహకార సంఘాలు ఏర్పాటు చేయబడినాయి. ఈ చేతిపని వారి యొక్క ప్రయోజనం నిమిత్తం ఈ సంవత్సరంలో అదనంగా 18 సహకార సంఘాలను ఏర్పాటు చేయటానికి ప్రణాళికలో రు. 0.15 లక్ష మొత్తం కేటాయించబడింది. ఈ మొత్తంలో రు. 0.02 లక్ష వ్యయంతో రెండు సంఘాలు యీ జిల్లాలో ఏర్పాటు చేయబడతాయి.

ప్రజారోగ్యం

విముక్త జాతుల వారికి మంచినీటి బావులను త్రవ్వించి పరిశుభ్రమైన నీరు సరఫరా చేయటం ఎంతైనా అవసరం. ఇందువల్ల ఈ సంవత్సరపు ప్రణాళికలో, రు. 0.02 లక్ష రెండు క్రొత్త బావులను త్రవ్వటానికి, రెండు పాత బావులను మరమ్మత్తు చేయటానికిగాను కేటాయించ బడింది.

ఇతర వెనుకబడిన తరగతులు.

విద్య

(ఏ) స్కాలరు షిప్పుల మంజూరు.

హరిజనులు, విముక్త జాతులవారే కాక ఇతర వెనుకబడిన తరగతుల వారిలో కూడ ఛాల వెనుకబడి సహాయ్యం అవసరమైనట్టి వారు చాలమంది

ఉన్నారు. యీ జాతులకు చెంది ప్రాథమిక, మాధ్యమిక, హెచ్.ఎస్.సి. తరగతులలో చదువుకొంటున్న విద్యార్థులకు రు. 5 లు లేక 7 లు చొప్పున స్కాలరుషిప్పులు ప్రతి సంవత్సర ఇవ్వబడుతున్నాయి. 1959–60 ప్రణాళికలో రు. 0.217 లక్ష మొత్తం యీ జిల్లాలో 362 స్కాలరు షిప్పులు ఇవ్వటానికిగాను కేటాయించబడింది.

(బి) ప్రయివేటు హాస్టళ్ళకు సహాయం

సంక్షేమ కార్యక్రమంలో ఆసక్తి ఉన్న కొన్ని స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు వెనుకబడిన తరగతులవారి కోసం హాస్టళ్ళు నడపటానికి ముందుకు వస్తున్నారు. క్రొత్త హాస్టళ్ళను నడిపేటందుకుగాను వారికి ఆర్థిక సహాయం చేయబడుతుంది. ఇందుకుగాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 1.054 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందువల్ల 703 మంది బోర్డర్లకు లాభం చేకూరుతుందని ఆశింపబడుతున్నది. యీ జిల్లాకు చెందిన స్వచ్ఛంద సంస్థలకు, వ్యక్తులకుకూడ యీ పథకం క్రింద లాభం చేకూరుతుంది.

(సి) క్రొత్త హాస్టళ్ళను ప్రారంభించటం.

విద్యా సంస్థలకు అనుబంధించ బడిఉన్న హాస్టళ్లు వెనుకబడిన విద్యార్థుల అవసరాలను పూర్తిగా తీర్చలేక పోతున్నందు వల్ల తెలంగాణా ప్రాంతంలో తగిన ప్రదేశాల్లో కొన్ని ప్రభుత్వ హాస్టళ్ళను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదించబడింది. ఇందుకుగాను 1959–60 ప్రణాళికలో రు. 0.82 లక్ష మొత్తం కేటాయించబడింది. ఈ హాస్టళ్లు ఎక్కడ స్థాపించాలనే విషయం ఇంకా నిర్ణయించబడలేదు.

కుటీర పరిశ్రమలు

ఈ పథకం క్రింద పనివారల పిల్లలు వడ్రంగం, కమ్మరి పని మొదలయిన కోర్సులను పరిశ్రమల శాఖచే నడుపబడే గుర్తించబడిన సంస్థలలో చదివేటందుకుగాను ఆ పిల్లలకు స్టయిఫండులు మంజూరు చేయబడుతున్నాయి. 1959–60లో 20 మంది పనివారల పిల్లలకు స్టయిఫండులు ఇచ్చే నిమిత్తం రు, 1,000 లు

కేటాయించబడినాయి. ఈ జిల్లాలోని 3 సహకార సంఘాలకు వాటా మూలధనం క్రింద రు. 0.03 లక్ష వరకు ఆర్థిక సహాయం చేయటానికి కూడ ప్రతిపాదించ బడింది.

స్త్రీ సంక్షేమం

స్త్రీ సంక్షేమశాఖ విభాగాల ఏర్పాటు

తెలంగాణా ప్రాంతంలో స్త్రీ సంక్షేమ శాఖ కార్యకలాపాలకు విస్తృతం చేసే ఉద్దేశంతో స్త్రీలు, పిల్లల సంక్షేమం నిమిత్తం 1959-60 లో 10 స్త్రీ సంక్షేమ శాఖ విభాగాలను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింపబడింది. ఇందులో రెండు విభాగాలు ఈ జిల్లలో ఏర్పాటు చేయబడతాయి ఇందుకుగాను సంవత్సరపు ప్రణాళికలో రు. 0 068 లక్ష కేటాయించబడింది.

సాంఘిక సంక్షేమం

సాంఘిక సంక్షేమ విస్తరణ కేంద్రాలు

ఈ పథకం క్రింద అయ్యే ఖర్చులో రాజ్య ప్రభుత్వ వాటాక్రింద ప్రణాళికలో ఈ సంవత్సరానికి గాను రు. 0.386 లక్ష మొత్తం కేటాయించ బడింది. ప్రస్తుతమున్న రెండు సాంఘిక సంక్షేమ విస్తరణ కేంద్రాలను నిర్వహించటానికి, ఈ జిల్లాలోని మొదటి దశ బ్లాకు ప్రాంతంలో సమన్వయ పద్ధతిలో ఒక అదనపు కేంద్రాన్ని ఏర్పాటు చేయటానికిగాను పై డబ్బు వినియోగింప బడుతుంది. ఈ అదనపు కేంద్రానికయ్యే ఖర్చు 5:12:6 నిష్పత్తిలో బ్లాకులు, కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డువారు, రాజ్య ప్రభుత్వం భరిస్తారు. ప్రజల నుండి వసూలు చేయబడే విరాళాలు కూడ ఇందుకుగాను వినియోగించ బడతాయి.

సాంఘిక, నైతిక పునరుద్ధరణ, సంరక్షణ కార్యక్రమాలు

"కరెక్షనల్ ఇనిస్టిట్యూషన్సు" నుండి విడుదల చేయబడే స్త్రీలకుగాను రాజ్యస్థాయిలో ఒక ఆశ్రయ కేంద్రాన్ని, 14 జిల్లా ఆశ్రయ కేంద్రాలను,

(పురుషులకు 3, స్త్రీలకు 11) ఏర్పాటు చేయటానికి, రాజ్యంలో ఇంతకు ముందు ఏర్పాటు చేయబడిన రాజ్య ఆశ్రియ కేంద్రాలను, జిల్లా ఆశ్రియ కేంద్రాలను కొనసాగించడానికి అయ్యే ఖర్చులో రాజ్య ప్రభుత్వ వాటా క్రింద 1959–60 ప్రణాళికలో రు. 6.32 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.153 లక్ష మొత్తం ఈ జిల్లా కోసం ప్రత్యేకించ బడింది. ఈ మొత్తంతో స్త్రీలకు గాను ఒక జిల్లా ఆశ్రియ కేంద్రం ఏర్పాటు చేయబడుతుంది.

రేడియో ప్రసారం

కమ్యూనిటీ రేడియో సెట్లను స్థాపించటం, నిర్వహణ

ఈ జిల్లాలో 225 కమ్యూనిటీ రేడియో సెట్లను స్థాపించడానికి ప్రతిపాదింపబడగా అందులో 60 సెట్లను మాత్రం 1956–59 లలో స్థాపించడం జరిగింది. ఈ సంవత్సరంలో 100 కమ్యూనిటీ రేడియో సెట్లను ఏర్పాటుచేసి నిర్వహించడానికి ప్రతిపాదింపబడింది. ఇంతేగాక 1–4–1959 తేదీకి పూర్వం స్థాపించ బడిన సెట్లను కూడ నిర్వహించటానికి ప్రతిపాదింపబడింది. ఇందుకు గాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 0,160 లక్ష మొత్తం కేటాయించ బడింది.

ప్రచారం

రెండవ పంచవర్ష ప్రణాళికను విజయవంతంగా అమలు పరచటంలో ప్రజలు శ్రద్ధ వహించేటట్టు చేయటానికి, వారు సంపూర్ణంగా సహకరించి పాల్గొనేటట్లు చేయటానికిగాను వివిధ పద్ధతుల్లో అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రచారం చేయటానికి ఏకీకృత కార్యక్రమం ఒకటి 1956–57 లో ప్రారంభించబడింది. ఈ కార్యక్రమాన్ని కొనసాగించటం కోసం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 6.80 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 20,319 లు ఈ జిల్లాలో క్రింది విధంగా వినియోగించటానికిగాను ప్రత్యేకించబడింది.

		రూపాయలు
1.	పి. ఎ. లకు యితర సిబ్బందికి జీతాలు	8,029
2.	సంచార ప్రచార వ్యానులకు పెట్రోలు, యితర ఖర్చులకు	2,400
3.	జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయబడే ప్రదర్శనలో పాల్గొనటానికి	250
4.	సంగీత, నాటకోత్సవాలు ఏర్పాటు చేయడానికి	500
5.	జిల్లా, తాలూకా కేంద్రాలలో ప్రణాళికా వారోత్సవం ఏర్పాటు చేయటానికి	900
6.	జిల్లాలో పనిచేస్తున్న బుర్రకథ దళం నిర్వహణ ఖర్చు	2,280
7.	సంచార వ్యానులకు పరికరాలు.	5,000
8.	ప్రస్తుతమున్న పబ్లిక్ గ్రంథాలయాలలో పైలట్ ప్రాతి పదికపై సమాచార కేంద్రాల నిర్వహణ....	960
	మొత్తం	20,319

అర్థ గణాంక శాఖ

రాజ్య స్థాయిలో జరిగే గణాంక వివరాల సంకలన కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో సమన్వయ పరచటానికి, సేకరించబడి సంకలనం చేయబడే గణాంక వివరాలను ఇంకా ఉత్తమంగా తయారు చేయటానికి ఉపయోగపడే "లయజన్ ఏజెన్సీ" గా పని చేయటానికిగాను "ఈ జిల్లాలో ఒక జిల్లా గణాంక విభాగం 1959–60 లో ఏర్పాటు చేయబడింది. ఒక జిల్లా గణాంకాధికారి (గెజిటెడ్) ఒక ఎకనామిక్ ఇన్‌వెస్టిగేటరు, ఒక అప్పరు డివిజను గుమస్తా, ఇద్దరు జవానులు ఈ శాఖలో నియమించ బడతారు. ఇందుకుగాను 1959-60 ప్రణాళికలో రు. 0.10 లక్ష కేటాయించ బడింది.

తంతి తపాలా సౌకర్యాలు

1959–60లో 95 బ్రాంచి తపాల ఆఫీసులను, హుజూరునగరులో ఒక టెలిగ్రాఫ్ ఆఫీసును, హుజూరునగరు, దేవరకొండలలో రెండు పబ్లిక్ కాల్ ఆఫీసులను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింప బడింది.

నల్లగొండ జిల్లా ప్రణాళిక, అభివృద్ధి సంఘం సభ్యుల జాబితా

కలెక్టరు .... అధ్యక్షుడు

1 శ్రీ దబ్బు సుబ్బారావు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు

2 ,, ఎస్. గోపాలన్, ఎక్జిక్యూటివ్ ఇంజనీరు (ఐబి)

3 ,, పి. ఎల్. సుబ్రమనియమ్, ఎక్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్&బి)

4 ,, డి. ఎస్. కృష్ణమూర్తి, జిల్లా మెడికల్ ఆఫీసరు

5 ,, మహమ్మద్ అబ్దుల్‌హఫీజ్, జిల్లా హెల్త్ ఆఫీసరు

6 ,, ఎస్. రామదాస్, జిల్లా విద్యాశాఖాధికారి

7 ,, సి. గణేశ్‌సింగ్, జిల్లా ప్లానింగ్ ఆఫీసరు

8 ,, ఎమ్. నాసిరుద్దీన్ జిల్లా వ్యవసాయ శాఖాధికారి

9 ,, అబ్దుల్‌హాఫీజ్, జిల్లా పశువైద్య శాఖాధికారి

10 ,, జి. డి. ఖురైషి, సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రారు

11 ,, దయారామ్‌ప్రసాద్, పరిశ్రమల, వాణిజ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు

12 ,, సైయద్ అహ్మద్‌కాద్రి, జిల్లా పంచాయతి ఆఫీసరు

13 ,, బి. కె. పెంటయ్య, స్పెషల్ సోషల్ ఆఫీసరు

14 ,, టి. శ్రీకృషన్‌రావు, లోకల్ ఇంజనీరు

15 ,, శ్రీ ఎమ్. వెంకటరావు, అసిస్టెంటు ఇంజనీరు (ప్లానింగ్)

16 ,, హుసైన్‌బిన్ మోసిన్, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు

17 ,, షా అబ్దుల్‌లతీఫ్, ఫిషరీస్ అసిస్టెంటు డైరెక్టరు

18 ,, కె. నరసింహారావు, అసిస్టెంటు రేడియో ఇంజనీరు

19 ,, మజరుల్‌హక్, డిప్యూటి కలెక్టరు, నల్లగొండ

20 ,, ఎమ్. ఎ. హుస్సైన్, డిప్యూటీ కలెక్టరు, భోంగీరు

21 ,, మహబూబ్ అలి. డిప్యూటి కలెక్టరు, మిర్యాలగూడ

22 ,, బాలకిషన్‌రావు, తహసీల్దారు, నల్లగొండ

23 ,, జి. వెంకటరెడ్డి, తహసీల్దారు. మిర్యాలగూడ

24 ,, టి. ఆర్. నారాయణరెడ్డి, తహసీల్దారు, దేవరకొండ

25 ,, వి. లక్ష్మారెడ్డి, తహసీల్దారు, భోంగీరు.

26 ,, సుల్తాన్ మొహియుద్దీన్, తహసీల్దారు, హుజూర్‌నగరు

27 ,, మహ్మద్ అమ్‌జాద్ అలీ, తహసీల్దారు, సూర్యాపేట

28 ,, ఎస్. ఎ. బియాబాని. తహసీల్దారు, రామన్నపేట

29 ,, ఎ. ఎన్. లీలాధరరావు, ఐ. పి. బి. డి. ఒ. దేవరకొండ

30 ,, టి. రామారెడ్డి, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు. పెద్దఊర

31 ,, టి. ఎస్. ఎన్. స్వామి, బి. డి. ఒ, మిర్యాలగూడ

32 ,, టి. మన్మాడ్ కిషన్. బి. డి. ఒ. నాక్రెకల్

33 ,, వి. గోపినాథ్. బి. డి. ఒ, సూర్యాపేట

34 ,, బి. ఎస్. మూర్తి, బి. డి. ఒ., చౌటుప్పల్

35 ,, ఎ. క్రిష్ణమూర్తి, బి. డి. ఒ. భోంగీరు

36 ,, జె. జగన్నాథరావు, బి. డి. ఒ. చింపపల్లి

37 ,, జి. రామచంద్రరావు, బి. డి. ఒ. నారాయణపూరు

38 ,, కె. లక్ష్మినారాయణ, బి. డి. ఒ. హుజూరునగరు

39 ,, ఎ. రాజారెడ్డి, బి. డి. ఒ. నల్లగొండ

40 ,, డి. వెంకటేశ్వరరావు, ఎం. పి.

41 ,, డి. రాజయ్య, ఎం. పి.

42 ,, ఎల్. వెంకటరెడ్డి, ఎం. ఎల్. ఎ., నల్లగొండ నియోజక వర్గం

43 ,, కొండా లక్ష్మణ్ బాపూజీ, డిప్యూటిస్పీకరు; ఎం. ఎల్. ఏ., చినకుందూరు నియోజక వర్గం

44 ,, కె. రామచంద్రారెడ్డి.- ఎం. ఎల్. ఏ., రామన్నపేట నియోజకవర్గం

45 ,, రావినారాయణరెడ్డి, ఎం. ఎల్. ఏ., భోంగీరు నియోజక వర్గం

46 శ్రీమతి అరుట్ల కమలాదేవి, ఎం. ఎల్. ఏ., ఆలేరు నియోజకవర్గం

47 శ్రీ బి. నరసింహారెడ్డి ఎం ఎల్. ఎ., సూర్యాపేట నియోజక వర్గం

48 ,, ఉప్పల మల్సూర్, ఎం. ఎల్. ఎ.

49 ,, దొడ్డా నరసయ్య, ఎం. ఎల్. ఎ.

50 ,, పి. వెంకటరెడ్డి, ఎం. ఎల్. ఎ.

51 ,, బి. ధర్మబిక్షమ్, ఎం. ఎల్. ఎ.

52 ,, జి. నారాయణరెడ్డి, ఎం. ఎల్. ఎ.

53 ,, ఎం. లక్ష్మయ్య, ఎం. ఎల్. ఎ.

54 ,, వి. వి. నరసింహారావు, అధ్యక్షుడు సి. ఎం. నల్లగొండ

55 ,, కె. ఎస్. స్వామి, అధ్యక్షుడు, సూర్యాపేట మునిసిపాలిటి

56 ,, డి. నరసింహారెడ్డి, మిర్యాలగూడ మునిసిపాలిటి అధ్యక్షుడు

57 ,, ఎం. రంగారెడ్డి, దేవరకొండ మునిసిపాలిటి అధ్యక్షుడు

58 ,, జి. సీతారామరెడ్డి, హుజూరునగరు మునిసిపాలిటీ అధ్యక్షుడు

59 ,, కె. కంకయ్య, రామన్నపేట మునిసిపాలిటి అధ్యక్షుడు

60 ,, ఎం. నారాయణరెడ్డి, సెక్రటరీ, టి. ఎ. సి. ఎ. నల్లగొండ

61 ,, కె. రామక్రిష్ణారెడ్డి, వకీల్

62 ,, ఎం. కొండలరావు, దేవరకొండ

63 ,, ఎ. వాసుదేవరావు, హుజూరునగరు

64 ,, వి. భాస్కరరావు, సూర్యాపేట

65 ,, ఎస్. అచ్చయ్య, నల్లగొండ

66 ,, జి. కొండలరావు, నల్లగొంగ

67 ,, పి. హనుమంతరావు, భోంగీరు

68 ,, పి. వి రంగారావు, కన్వీనరు భారత్ సేవక్ సమాజ్

69 ,, కె. వెంకటరామారావు, బి. ఎ ఎల్. ఎల్ బి.

70 ,, కడాటి నారాయణరావు, సూర్యాపేట

71 ,, సి. రంగారావు, సూర్యాపేట మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షుడు

72 ,, వి. పట్టాభి రామరావు, కొప్పోలు

73 ,, కె. వెంకటరెడ్డి, రామన్నపేట

74 ,, వి. రామచంద్రారెడ్డి, పోచంపల్లి

75 ,, కె. పురుషోత్తమరెడ్డి, భోంగీరు

76 ,, ఎన్. సత్యనారాయణరెడ్డి, అడ్వకేటు, నల్లగొండ

77 ,, ఆర్. రాజేశ్వరరావు, సూర్యాపేట

78 ,, అబ్దుల్ రహిమాన్ చిష్తి, ఎం, సి. భోంగీరు

79 ,, ఎం. నరసయ్య, నల్లగొండ

80 ,, టి. వెంకట పాపిరెడ్డి. అధ్యక్షుడు, పొస్టు ఇంటెన్సివ్ బ్లాక్, భోంగీరు

81 ,, కె. చిన వెంకటరామరావు, నల్లగొండ

82 ,, వి. కొండలరావు, కొవ్వూరు